# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





సబ్ ఎడిటర్: మహేష్ యాదవ్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 సంచిక : 198 సోమవారం 9-12-2024 పేజీలు : 8 వెల-6


## సిరియాలో అంతర్యుద్ధం.. దేశం విడిచి పారిపోయిన అధ్యక్షుడు బషర్

రాజధాని డమాస్కస్‌లోకి ప్రవేశించిన

తిరుగుబాటు దళాలు గుర్తుతెలియని

ప్రాంతానికి పరారైన అధ్యక్షుడు

అధికార మార్పిడికి సిద్ధంగా

ఉన్నామంటూ ప్రధాని జలాలి ప్రకటన




2లో

సిరియాలో అంతర్యుద్ధం తీవ్ర రూపం దాల్చింది. రష్యా, ఇరాన్ దేశాల మద్దతు ఉన్న అధ్యక్షుడు బషర్ అల్ అస్సాద్‌ను గద్దె దించడమే లక్ష్యంగా తిరుగుబాటు గ్రూపులు, మిలిటెంట్ల రాజధాని డమాస్కస్ నగరంలోకి ప్రవేశించాయి. దీంతో బషర్ అల్ అస్సాద్ దేశం విడిచి పారిపోయారు. తిరుగుబాటుదారులు డమాస్కస్‌లోకి ప్రవేశించడానికి ముందే ఆయన గుర్తు తెలియని ప్రాంతానికి వెళ్లిపోయారు. దీంతో గత 24 ఏళ్లుగా సిరియాలో అసద్ పాలనకు, 50 ఏళ్లుగా సాగుతున్న అతడి కుటుంబ పాలనకు ముగింపు పడింది.




# ధరణిపై దూకుడు పెంచిన ప్రభుత్వం

ధరణిపై తెలంగాణ ప్రభుత్వం దూకుడు పెంచింది. ధరణి సమస్యలను శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టింది. ధరణిని ప్రక్షాళన చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ధరణిని ప్రక్షాళన చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో గోస అనుభవించామని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులను ఎన్నో ఇబ్బందులు పెట్టిందని ధ్వజమెత్తారు. రైతులకు మంచి జరిగే ప్రతి సూచన స్వీకరిస్తామని తెలిపారు. తిరస్కరించిన ప్రతి ఫిర్యాదు ఎందుకు చేశారో కారణం ఉంటుంద న్నారు. ధరణిలో కొన్ని మార్పులు చేశామని చెప్పారు. ధరణి నిర్వహణను విదేశీ సంస్థ నుంచి ఎన్ఐసీకి మార్చామని అన్నారు. లోపాలు సరిచేసి ఆర్‌వోఆర్ చట్టం 2024 తెస్తున్నామని చెప్పారు. కొత్త చట్టాన్ని అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదిం పజేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.గత ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దు చేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగిందని గుర్తుచేశారు. పదేళ్లలో కేసీఆర్ కట్టిన ఇళ్లు గ్రామాల్లో కనపడటం లేదన్నారు. ఇవాళ(ఆదివారం) గాంధీభవన్‌లో మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ... నియోజకవర్గనికి 3500 ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. గిరిజన నియోజ కవర్గాల్లో ఎక్కువ ఇళ్లను కేటాయిస్తామని చెప్పా రు.పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేయని పనులను ఒక సంవత్సరం కాలంలోనే రేవంత్ ప్రభుత్వం చేసి చూపెట్టిందని అన్నారు. తమ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి యూట్యూబ్ చానల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలను ఖచ్చి తంగా అమలు చేస్తామని తెలిపారు. ఇప్పటికీ కొన్ని అమలు చేశామని.. రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం

రేపటి నుంచి తెలంగాణ అసెంబ్లీ,

మండలి సమావేశాలు

ఎర్రవల్లి ఫాంహౌస్ లో బీఆర్ఎస్

ప్రజాప్రతినిధులతో కేసీఆర్ సమావేశం

ఉభయ సభల్లో అనుసరించాల్సిన

వ్యూహంపై చర్చ




రేపటి నుంచి తెలంగాణ అసెంబ్లీ, శాసనమండలి సమావేశాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పార్టీ అధినేత కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. గజ్వేల్ జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్ లో ఈ సమావేశం జరిగింది.

డిసెంబరు 9 నుంచి అసెంబ్లీ, మండలి సమావేశాలు జరగనున్న నేపథ్యంలో, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఉభయ సభల్లో అనుసరించాల్సిన వ్యూహం గురించి వివరించారు. అసెంబ్లీ, మండలిలో లేవనెత్తాల్సిన అంశాలపై చర్చించారు.

# ఈ స్టంట్స్ చూస్తుంటే ఆశ్చర్యంగా ఉంది : జగన్

నిన్న రాష్ట్రంలో మెగా పేరెంట్-టీచర్ సమావేశాలు

తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన వైసీపీ అధినేత జగన్

పేరెంట్-టీచర్ సమావేశాలు ఎప్పటినుంచో జరుగుతున్నాయని వెల్లడి

కూటమి ప్రభుత్వం పేరుమార్చి ప్రచారం చేసుకుంటోందని ఆగ్రహం

సిగ్గనిపించడం లేదా? అంటూ ఫైర్

2లో

ఏపీలో కూటమి ప్రభుత్వం నిన్న రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్ మీటింగ్స్ నిర్వహించడంపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రతి స్కూల్లో పేరెంట్స్ కమిటీ సమావేశాలు జరగడం సాధారణమైన విషయం అని, కానీ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆ సమావేశాల పేరు మార్చి ఆ మీటింగ్స్ ఏదో ఇప్పుడే జరుగుతున్నట్టుగా ప్రచారం చేసుకుంటోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈ స్టంట్స్ చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందని జగన్ తెలిపారు.వైసీపీ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను ఎంతో కష్టపడి తీర్చిదిద్దామని... కానీ ఆ స్కూళ్లను, విద్యారంగాన్ని కూటమి ప్రభుత్వం నాశనం చేస్తోందని మండిపడ్డారు. అమ్మకు వందనం పేరిట తల్లిదండ్రులకు సున్నం రాశారని, వారిని మోసం చేయడమే కాకుండా, రొటీన్ గా జరిగే పేరెంట్స్ సమావేశాలపై వారితో పబ్లిసిటీ చేయించు కుంటున్నారని జగన్ విమర్శించారు. ఈ ప్రపంచంలో చంద్రబాబు మాత్రమే ఇలాంటి మోసాలు చేయగలరని, ఇంతటి నటనా కౌశలం చంద్రబాబుకే సొంతం అని ఎద్దేవా చేశారు.



# పట్టాలెక్కిన అభివృద్ధి

కొత్త ప్రభుత్వ ఏర్పాటై నేటికి సరిగ్గా ఏడాది దాటి రెండు రోజులైంది. ప్రభుత్వం ఏర్పాటై తక్కువ రోజులే అయినా ఉమ్మడి జిల్లాలో అభివ ృద్ధి పనులకు భారీగానే నిధులు కేటాయింపు జరిగింది. ఈ నిధులతో చాలాచోట్ల పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎమ్మెల్యేలు ప్రభుత్వం నుంచి నిధులు సాధించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే పనిలో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం వారు పదవిలోకి వచ్చి ఏడాది కాలమే కావడంతో పూర్తిస్థాయిలో అభివ ృద్ధి పనులు పూర్తి కాకపోయినా.. అటువైపుగా అడుగులు మాత్రం పడ్డాయి. నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు కూడా ప్రారంభం అవుతున్నాయి. ఈ సమావేశాల్లో తమ ప్రాంత సమస్యలపై గళమెత్తి వాటికి కావాల్సిన నిధులు సాధించేందుకు ఎమ్మెల్యేలు సిద్ధమయ్యారు. ఈ సమావేశాల సందర్భంగా మరికొన్ని పనులకు నిధులు తెస్తారన్న ఆశతో ఉమ్మడి జిల్లా ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు.

కాంగ్రెస్ ఏడాది పాలనలో

ఉమ్మడి జిల్లాకు నిధుల వరద

కొన్నిచోట్ల పనులు ప్రారంభం..

కొన్నిచోట్ల పూర్తి

సీఎం సొంత నియోజకవర్గంలో

మరింత చురుగ్గా..

దామగుండంలో నేవీ రాడార్

ప్రాజెక్టు పనులు షురూ

ఫార్మాసిటీ స్థానంలో ఫ్యూచర్

సిటీకి అడుగులు

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ఏడాది పూర్తి

నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

సమస్యలపై గళమెత్తేందుకు

ఎమ్మెల్యేలు సిద్ధం



2లో

## 'ఛలో ఢిల్లీ' కార్యక్రమం విరమించుకున్న రైతులు




పంటలకు మద్దతు ధర

చట్టబద్ధం చేయాలంటున్న

పంజాబ్ రైతులు

ఛలో ఢిల్లీ కార్యాచరణకు పిలుపు

గత కొన్ని రోజులుగా ఢిల్లీ

సరిహద్దుల్లో శంభు వద్ద ఉద్రిక్తతలు

2లో

ఇవాళ రైతులపై టియర్ గ్యాస్

ప్రయోగించిన పోలీసులు

పలువురు రైతులకు గాయాలు

# పట్టాలెక్కిన అభివృద్ధి

రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో ఉమ్మడి జిల్లాలో అభివ ృద్ధి పరుగులు పెడుతోంది. ఎమ్మెల్యేలు స్థానిక సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులను రాబడుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో అభివ ృద్ధి పరుగులు పెడుతోంది. ఎన్నికల ముందు టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలకు మించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. విడతల వారీగా రూ.1,200 కోట్ల నిధులతో పనులు ప్రారంభమయ్యాయి. అందులో ప్రధానంగా కొడంగల్, నారాయణపేట ఎత్తిపోతల పథకానికి రూ.2,945.5 కోట్లు, పశు వైద్య కళాశాలకు రూ.360 కోట్లు, ప్రధాన రోడ్లు, కల్వర్టుల నిర్మాణానికి రూ.344.5 కోట్లు, ఆర్‌అండ్‌బీ అతిథి గ ృహాలకు రూ.6.8 కోట్లు, ప్రభుత్వాసుపత్రి, మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరఫీ కళాశాలలకు రూ.224.5 కోట్లు ఇతర పనులకు రూ.213.2 కోట్లు, సమీక ృత గురుకుల పాఠశాలలకు రూ.150 కోట్లు, ఇంజనీరింగ్ కళాశాలకు రూ.30 కోట్లు, కోస్గి మహిళా డిగ్రీ కళాశాలకు రూ.11 కోట్లు, దౌల్తాబాద్, బొంరాసపేట్ మండల కేంద్రాల్లో జూనియర్ కళాశాలలకు రూ.7.13 కోట్లు, కొడంగల్ మున్సిపల్ అభివ ృద్ధికి రూ.45 కోట్లు, శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివ ృద్ధికి రూ.18.50 కోట్లు, హరే రామ, హరే క ృష? ట్రస్టు అల్పాహారం కిచెన్ షెడ్డు, మూడు నూతన మండలాల కాంప్లెక్స్‌లు, పాఠశాలల అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ భవనాలు రూ.76 కోట్లకుపైగా నిధులు, కడా పరిధిలోని ఇతరాత్ర అభివ ృద్ధి పనులకు రూ.400 కోట్లు మంజూరుతో పనులు ప్రారంభమయ్యాయి.

**వికారాబాద్ నియోజకవర్గంలో**

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సంవత్సరం కాలంలో అనంతగిరి అభివృద్ధిపై ప్రసాద్‌కుమార్ ప్రత్యేకంగా ద ృష్టి సారించారు. పర్యాటకంగా అభివ ృద్ధి పరిచే చర్యలతో పాటు అర్బన్ పార్క్ అభివ ృది? పనులకు 15 రోజుల క్రితం శంకుస్థాపన చేశారు. అనంతగిరి కోసం ఇది వరకు రూ.200 కోట్లు మంజూరవగా, ఇటీవల అదనంగా మరో రూ. 75కోట్లు మంజూరయ్యాయి. వికారాబాద్ నియోజకవర్గ రోడ్ల కోసం రూ. 60కోట్లు మంజూరయ్యాయి. ఆయా మండలాల నుంచి జిల్లా కేంద్రానికి రవాణా సదుపాయం కల్పించే విధంగా రోడ్లను అభివ ృద్ధి పరిచే చర్యలు చేపడుతున్నారు.

**తాండూరులో..**

తాండూరు నియోజకవర్గంలో అభివ ృద్ధి పనులు పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ముందంజలో ఉన్నారు. పారిశ్రామిక వాడ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, లింకు రోడ్లు, రోడ్ల అభివ ృద్ధి, మార్కెట్ యార్డు విస్తరణకు, ట్రామాకేర్ సెంటర్ వంటి వాటిపై హామీలు ఇచ్చారు. అందులో విద్యాపరంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు రూ. 150కోట్లు మంజూరు చేయించారు. తాండూరు – వికారాబాద్ రోడ్డు డబుల్ రోడ్డుగా మార్చేందుకు రూ. 101 కోట్లు, నియోజకవర్గంలో రోడ్ల అభివ ృద్ధికి రూ. 227.8 కోట్లు, బషీరాబాద్ – కరన్‌కోట్ రోడ్డుకు రూ. 30కోట్లు, 4 కిలోమీటర్ల జాతీయ రహదారికి రూ. 35కోట్లు మంజూరు చేయించారు. వైద్య పరంగా మండల స్థాయి ఆస్పత్రి నుంచి సిహెచ్‌సిగా బషీరాబాద్ ఆస్పత్రి మార్పు, పరిపాలన పరంగా ఆర్డీఓ స్థాయి నుంచి సబ్ కలెక్టర్ స్థాయిగా అప్‌గ్రేడ్ చేఇంచారు. తాండూరు మున్సిపాలిటీలో మంచి నీటి ఎద్దడి తీర్చేందుకు రూ. 34 కోట్లు మంజూఉ చేయించారు. ఇంకా కొన్ని పనులు ప్రారంభం కావాల్సి ఉంది.

**చేవెళ్లలో..**

త్వరలోనే హైదరాబాద్– బీజాపూర్ హైవేకు మోక్షం కలగనుంది. ఇటీవలే చేవెళ్ల మండలం ఆలూరు వద్ద లారీ కూరగాయలు అమ్ముకునే రైతులపై నుంచి వెళ్లడం తో నలగురు దుర్మరణం చెందటంతో ఎమ్మెల్యే కాలె యాదయ్యతో పాటు అధికారులు స్పందించారు. త్వరలో పనులు ప్రారంభించి పూర్తి చేసేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల, మొయినాబాద్, శంకర్‌పల్లి, షాబాద్ తదితర మండలాల్లో పలు సమస్యలు ప్రజలను వెంటాడుతున్నాయి. చేవెళ్ల మండల కేంద్రంలోని ఆర్‌టీసీ బస్టాండ్ ఆధునికీకరణ పనులు నత్తనడక సాగుతున్నాయి.

**షాద్‌నగర్‌లో..**

ఎన్నికలకు ముందు షాద్‌నగర్ నియోజకవర్గ అభివ ృద్ధి కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇచ్చిన హామీల్లో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం మినహా ఇతర హామీలు అమలవుతున్నాయి. ఏడాది కాలంలో నియోజకవర్గాభివ ృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.733.67 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు, షాద్‌నగర్ చౌరస్తా నుంచి సోలిపూర్ చౌరస్తా వరకు పాత జాతీయ రహదారి నిర్మాణం పూర్తయింది. అసంపూర్తిగా ఉన్న 100 పడకల ఆస్పత్రికి నిధులు కేటాయించారు. ఎస్‌డీఎఫ్ ద్వారా రూ.9.50 కోట్లు, ఎంఎంజీఆర్‌ఈఎస్ నిధులు రూ.8.17 కోట్లు మంజూరయ్యాయి. మున్సిపల్ స్టేడియానికి రూ.2.75 కోట్లు, కొందుర్గు మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి రూ.150 కోట్లు మంజూరయ్యాయి. షాద్‌నగర్‌లో 100పడకల ఆస్పత్రి పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం అదనంగా రూ.70 లక్షలు మంజూరు చేసింది. మూడు నెలల్లో ఆస్పత్రి అందుబాటులోకి రానుంది.

**కల్వకుర్తిలో నిధులు మంజూరు**

కల్వకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ ఏడాది కాలంలో అభివ ృద్ధి పనులకు రూ.300 కోట్లు మంజూరు చేయించారు. ఆరు బీటీ రోడ్ల నిర్మాణానికి 204 కోట్ల నిధులు కేటాయించారు. మాడుగుల మండల కేంద్రంలో అంతర్గత మురుగు కాల్వల నిర్మాణం, ఆమనగల్లు పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి, వివిధ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు నిధులు రప్పించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డీ82 కాల్వ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు రూ.17కోట్లు పరిహారం మంజూరు చేయించారు. తలకొండపల్లి మండలం ఖానాపూర్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయించారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చిన కొన్నింటిని ఇంకా పూర్తి చేయించాల్సి ఉంది.

**మేడ్చల్‌లో..**

మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. ఆయన ఏడాది క్రితం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు చాలా ప్రారంభం కాలేదు. కొన్ని పథకాలకు కొద్దిపాటి నిధులు వచ్చినా ఇంకా పనులు ప్రారంభం కావాల్సి ఉంది. ఇక్కడ ప్రధానంగా డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మల్లారెడ్డి తన సొంత డబ్బులతో అవసరమైతే తనకు చెందిన ఇంజనీరింగ్ కాలేజీ భవనంలోనైనా డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తానని ఆరేళ్ల క్రితం ఇచ్చిన హామీ ఇప్పటి వరకు నెరవేరలేదు. 8 ఎకరాల విశాలమైన స్థలం, ఆహ్లాదకరమైన వాతావరణంలో రాజీవ్‌రహదారికి ఆనుకుని శామీర్‌పేట నడిబొడ్డున ఉన్న బస్టాండ్ నేడు కళావిహీనంగా మారింది. మేడ్చల్ రైతుబజార్ 13 సంవత్సరాలుగా కనీసం ప్రారంభానికి నోచుకోలేదు. జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్య కూడా ప్రజలకు శాపంగా మారింది. ఈ సమస్యలన్నింటిపై మల్లారెడ్డి ద ృష్టి సారించి పరిష్కరిస్తారని నియోజకవర్గ ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు.

**ఫార్మాసిటీ స్థానంలో ఫ్యూచర్ సిటీకి అడుగులు**

కాంగ్రెస్ పభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి కావస్తున్నందున కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాల మధ్య ఏర్పాటు చేయతలపెట్టిన ఫార్మాసిటీని రద్దు చేస్తామన్నది ప్రధాన అంశం. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు దీని స్థానంలో ఫ్యూచర్ సిటీని తెరపైకి తేవడం ఇక్కడ ప్రజల్లో ఆశలు రేకెత్తుతున్నాయి. ఇప్పటికే మీర్‌ఖాన్‌పేట్ వద్ద యంగ్ ఇండియా స్కిల్ డెవల్‌పమెంట్ యూనివర్సిటీకి పునాదులు వేశారు. ఓఆర్‌ఆర్ ఎగ్జిట్ 13 నుండి మీర్‌ఖాన్‌పేట్ స్కిల్ వర్సిటీ వరకు 300 అడుగుల వెడల్పుతో గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు సర్వే పనులు కూడా పూర్తయ్యాయి. కొంగరకలాన్ దగ్గర ఆగస్టు 23న కేన్స్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమను ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. అంతేగాక ఫాక్స్‌కాన్ ఎలక్ట్రానిక్స్ పనులు కూడా వేగవంతంగా నడుస్తున్నాయి.

**ఇబ్రహీంపట్నంలో..**

నియోజకవర్గంలో కొన్ని అభివ ృద్ధి పనులు జరుగుతుండగా, గత ఎన్నికల్లో ఇక్కడి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఇచ్చిన హామీలు కొన్ని ఇంకా ఆచరణకు దాల్చలేదు. నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై శేరిగూడ వద్ద ఓ వైపున అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయించడంతో ప్రయాణానికి మార్గం సుగమమైంది. కాగా మరో వైపు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల్సి ఉంది. వనస్థలిపురంపై కాలనీలనుండి అబ్దుల్లాపూర్‌మెట్ పరిధి పసుమాముల రాయిన్ చెరువులో వదిలిన మురుగునీటిని పైప్‌లైన్ ద్వారా ఔటర్ రింగు రోడ్డు వరకు తరలించి ఇక్కడ నాలాలో వదులుతామని ఎమ్మెల్యే రంగారెడ్డి ఇచ్చిన హామీ నెరవేరలేదు. నిధులు లేక మధ్యలోనే ఆగిపోయిన ఇబ్రహీంపట్నం తహసీల్దారు కార్యాలయ భవనానికి నిధులు విడుదల కాలేదు.

**మహేశ్వరంలో..**

అమెజాన్ ఆర్థిక సహాయంతో 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా తీర్చి దిద్ది ప్రజలకు ఇచ్చిన హామీని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నిలబెట్టుకున్నారు. సంవత్సరం క్రితం ఎన్నికల ప్రచారంలో భాగంగా సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరంలో గ్రామీణ క్రీడాకారుల కోసం మినీ స్టేడియం, ప్రజల రవాణా సౌలభ్యం కోసం శంషాబాద్ నుంచి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు మెట్రో రైలు మార్గం, ప్రజారోగ్యం కోసం 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతానంటూ హామీలిచ్చారు. కాగా మినిస్టేడియం నిర్మాణం, మెట్రోరైలు మార్గం హామీలుగానే మిగిలాయి.

**పరిగి నియోజకవర్గంలో..**

పరిగిలో మంచినీటి సమస్య పరిష్కారానికి అమ ృత్–2కింత రూ.16 కోట్లతో ట్యాంకుల నిర్మాణాలు,పైపులైన్ నిర్మాణాల కోసం ఇటివలే శంకుస్థాపన చేశారు. పరిగి మునిసిపాలిటికి ఆగిపోయిన రూ.25 కోట్ల నిధులను తీసుకు రాగలిగారు. పరిగి మండలం జాఫర్‌పల్లిలో అర్బన్‌పార్కు ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మెయిన్ రోడ్ల నుంచి లింక్‌రోడ్లకు తారు రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు.

**నేవీ రాడార్ ప్రాజెక్టుకు అడుగులు**

వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం అడవుల్లో వీఎల్‌ఎఫ్ నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటు విషయంలో అనేక అడ్డంకులు.. అవాంతరాలు ఎదురైనప్పటికీ ఎట్టకేలకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయించగలిగారు. 2010–11లోనే ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు బీజం వేసినప్పటికీ 14 ఏళ్ల తర్వాత శంకుస్థాపన కావడం విశేషం. గత ప్రభుత్వంలోనే రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపినప్పటికీ.. కొన్ని శరతుల కారణంగా జాప్యం జరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిగి ఎమ్మెల్యే, సీఎంపై ఒత్తిడిని పెంచి శంకుస్థాపన చేయించగలిగారు

## ఈ స్టంట్స్ చూస్తుంటే ఆశ్చర్యంగా ఉంది: జగన్

"విద్యార్థులు–టీచర్లు–తల్లిదండ్రులతో సమావేశాలు కొత్త కాదు. వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యారంగంలో అమలు చేసిన ప్రతి విప్లవాత్మక మార్పులో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి సూచనలు తీసుకున్నాం. కానీ, ఈ సమావేశాలకు కొత్త పేర్లు పెట్టి తామేదో కొత్తగా చేస్తున్నామని చంద్రబాబు, ఇతర నేతలు భ్రమలు కల్పిస్తున్నారు. అంతేకాదు... పేరెంట్స్ కమిటీ సమావేశాలకు దాతల నుంచి చందాలు, వస్తు సామగ్రిని తీసుకోవాలని ఏకంగా సర్క్యులర్ పంపడం మరింత ఆశ్చర్యం కలిగించే విషయం.

మేం అమలు చేసిన అమ్మ ఒడి పథకాన్ని ఆపేశారు. నిన్నటి పేరెంట్స్ కమిటీ సమావేశాల్లో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దీని గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు.

అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విద్యారంగాన్ని దిగజార్చారు. కావాలనే సమస్యలు స ృష్టించి, ఉద్దేశపూర్వకంగా పిల్లలు ప్రైవేటు స్కూళ్లకు వెళ్లేలా చేస్తున్నారు. తద్వారా వారి తల్లిదండ్రులపై ఆర్థికభారం మోపుతున్నారు. ఇప్పుడే అదే పిల్లల ముందుకు, తల్లిదండ్రుల ముందుకు వెళ్లి ఏమార్చే మాటలు చెప్పడానికి, వారిని మభ్యపెట్టడానికి సిగ్గేయడంలేదా?" అంటూ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు ఓ భారీ ట్వీట్ చేశారు.

## 'ఛలో ఢిల్లీ' కార్యక్రమం విరమించుకున్న రైతులు

పంటలకు మద్దతు ధరను చట్టబద్ధం చేయాలని కోరుతూ పంజాబ్ రైతులు తలపెట్టిన 'ఛలో ఢిల్లీ' కార్యక్రమం గత కొన్ని రోజులుగా ఉద్రిక్తతలు స ృష్టిస్తోంది. ఇవాళ కూడా ఢిల్లీ సరిహద్దుల్లో శంభు వద్ద మరోసారి ఉద్రిక్తత నెలకొంది. ముందుకు చొచ్చుకువస్తున్న రైతులపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. పోలీసులకు, రైతులకు మధ్య జరిగిన తోపులాటలో పలువురు రైతులు గాయపడ్డారు.

రైతులను నిలువరించేందుకు పోలీసులు భారీ సంఖ్యలో మోహరించారు. రైతులు కూడా కదం తొక్కుతుండడంతో పరిస్థితి ఎటు దారితీస్తుందన్న దానిపై ఆందోళన నెలకొంది. అయితే, పరిస్థితిని అంచనా వేసిన రైతులు 'ఛలో ఢిల్లీ' కార్యక్రమం విరమించుకున్నారు. కొందరు రైతులు గాయపడిన నేపథ్యంలో, ముందుకు వెళ్లకపోవడమే మంచిదని రైతు సంఘాల నేతలు నిర?యించుకున్నారు.

## ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలమైందని, అంశాల వారీగా ప్రభుత్వాన్ని నిలదీయాలని కేసీఆర్ సూచించారు. విద్యారంగంలో ప్రభుత్వ వైఫల్యాలను, ముఖ్యంగా గురుకుల పాఠశాలల్లో నెలకొన్న పరిస్థితులను ఎండగట్టాలని అన్నారు. మూసీ సుందరీకరణ, హైడ్రా అంశాల్లో ప్రభుత్వాన్ని నిలదీయాలని పేర్కొన్నారు.

## కాలికి గాయంతో ఆసుపత్రిలో చేరిన మంచు మనోజ్..!

**మంచు ఫ్యామిలీలో విభేదాలంటూ ఈ ఉదయం వార్తలు**

**మనోజ్, మోహన్ బాబు పరస్పరం పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారంటూ ప్రచారం**

**ఖండించిన మంచు ఫ్యామిలీ**

**తాజాగా మంచు మనోజ్ ఆసుపత్రిలో చేరడం చర్చనీయాంశంగా మారిన వైనం**

మీడియాలో వస్తున్న వార్తలను బట్టి మోహన్ బాబు ఫ్యామిలీలో ఏదో జరుగుతోందన్న విషయం చర్చనీయాంశంగా మారింది. తన తండ్రి మోహన్ బాబు తనపై దాడి చేశాడంటూ మంచు మనోజ్ ఇవాళ పోలీసులను ఆశ్రయించినట్టు... కాదు, మనోజే నాపై దాడి చేశాడంటూ మోహన్ బాబు కూడా ఫిర్యాదు చేసినట్టు కథనాలు వచ్చాయి. ఈ వార్తలను మంచు ఫ్యామిలీ ఖండించింది.

అయితే, మంచు మనోజ్ కాలికి గాయంతో ఆసుపత్రిలో చేరడం ఆయా కథనాలకు బలం చేకూర్చుతోంది. హైదరాబాదు బంజారాహిల్స్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మంచు మనోజ్ ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. ఆయన సరిగా నడవలేకపోతున్న స్థితిలో, భార్య మౌనికతో కలిసి ఆసుపత్రికి వచ్చారు. ఓ వ్యక్తిని ఆసరాగా చేసుకుని ఆసుపత్రిలోకి ప్రవేశించారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో దర్శనమిస్తోంది.




# నజ్రుల్ విప్లవ ప్రేమతత్వం

"నేను ఆరిరేయస్ (రాత్రి అంధకార దేవత) వేణువును. జ్వర పడిన ప్రపంచానికి నేను నిద్ర తెప్పిస్తాను. ఆయాసపడుతున్న నరక దేవాలయం భయంతో మరణించేలా చేస్తాను. నేను భూమికీ, ఆకాశానికీ విప్లవ సందేశం తెస్తాను. నేను సదా విద్రోహిని. నేను ఈ ప్రపంచానికతీతంగా శిరసు ఎత్తుతాను. చాల ఉన్నతంగా, ఒక్కణ్నే, స్థిరంగా." %––% కాజీ నజ్రుల్ ఇస్లాం 'విద్రోహి', 1922

భీమా కోరేగావ్ ఎల్గార్ పరిషత్ కేసులో రెండవ ఐదుగురు 28 ఆగస్టు 2018న అరెస్ట్ అయినప్పుడు రోమిలా థాపర్‌తో పాటు ఐదుగురు ప్రముఖులు, ఈ కేసు శోధించడానికి స్పెషల్ ఇన్వెస్టి గేటివ్ టీమ్ వేయాలని, అందాకా అరెస్టయినవారికి బెయిల్ ఇవ్వాలని సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్‌ను 2%––%1 మెజారిటీతో నిరాకరిస్తూ మా హౌజ్ అరెస్ట్‌కు మరేదయినా సముచితమైన న్యాయావకాశాలు వెతుక్కొమ్మని రెండు నెలల వ్యవధి యిచ్చిన పుడు, 'ఈ రెండు నెలలు ఇంటి నుంచి కదలలేరు కదా మా కోసం ఏదైనా పుస్తకం రాయండి' అని ఫోన్ మీద కోరింది గీతా రామ స్వామి (హైదరాబాద్ బుక్ ట్రస్ట్ తరపున). అపుడామె నాలుగు ప్రత్యామ్నాయాలు సూచించింది. వాటిలో రెండే స్పష్టంగా గుర్తున్నాయి. సుభాష్ చంద్రబోస్‌పై లేదా కాజీ నజ్రుల్ ఇస్లాంపై. నేను వెంటనే కాజీ నజ్రుల్ ఇస్లాంపై రాస్తానని ఒప్పుకున్నాను.

ఒక విద్రోహి కవిగా నజ్రుల్ ఇస్లాం గురించి ఎప్పుడు మొదటిసారి విన్నానో చెప్పలేను గానీ నక్సల్బరీతో పాటే అప్పటి తూర్పు పాకిస్తాన్‌గా ఉన్న బాంగ్లాలో కూడ ఆ ప్రభావంతో ఏర్పడిన ఎం.ఎల్. పార్టీ గురించి విన్నాను. ఆ పార్టీ బాంగ్లా విప్లవ సంప్రదాయానికి దోహదం చేసిన తొలి విప్లవ తత్వ వేత్తలుగా మౌలానా భషానీ, కాజీ నజ్రుల్ ఇస్లాంలను గుర్తించడం విన్నాను.

1971లో బాంగ్లా జాతీయోద్యమాన్ని స ృజన, విరసం తొలి దశలో (ముక్తి ఫౌజ్ ప్రవేశం దాకా) సమర్థించినప్పుడు సాహిత్య అకా డమీ ప్రచురించిన 'నజ్రుల్ ఇస్లాం జీవితం %––% సాహిత్యం' ఆధారంగా స ృజనలో పరిచయం ప్రచురించాం. ఎస్. కె. సంపాదకత్వంలో వెలువడిన 'బాంగ్లాదేశ్‌లో మార్చింగ్ గీతం' కవితానువాదం ప్రచురించాం. నజ్రుల్ ఇస్లాంపై రాయడానికి ఒప్పుకోవడానికి ఆ




నేపథ్యం ఉంది.

నేను పూణే ఎరవాడ జైలుకు పోయాక కవిత్వాను వాదం మొదలుపెట్టి, కరదీపికగా ఆమె ఇచ్చిన పీటర్ కస్టర్స్ నజ్రుల్‌పై ప్రసంగ వ్యాసాలు చదివాక %––% కమ్యూనిస్టు విప్లవకారుని నుంచి, విప్లవధార అంత స్రోతస్విని గానే ఉంటూ 1921 నుంచి 41 దాకా ఈ దేశం సంపూర? స్వాతంత్ర్యం పొందాలంటే కార్మిక వర్గ రాజకీయ ద ృక్పథంతోపాటు హిందూ ముస్లిం మత సామరస్యం లక్ష్యాన్ని తీవ్రమైన వ్యగ్రతతో కాజీ నజ్రుల్ ఇస్లాం ఎంచుకున్నాడని అర్థమైంది.

# విద్యార్థుల కు ఉచిత డి. ఎస్. సి - 2024 మెటీరియల్ పంపిణీ





## ఉచిత విద్య అందించేందుకు కృషి -టి. డీ. పి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 08 . పల్లె వెలుగు ):ఇమాముల సంఘం జిల్లా అధ్యక్షులు హాఫీజ్ అంజద్ భాష సిద్దిఖి ఆధ్వర్యంలో ప్రముఖ ఉర్దూ రచయిత సి. అబ్దుల్ అజీజ్ తయారు చేసిన జీ. కె. కరెంట్ అఫెర్స ను హాఫిజ్ అంజద్ భాషా సిద్ధికి మరియు 19 వ వార్డు టిడిపి ఇంచార్జ్ షేక్ మున్నా తమ స్వంత నిధుల తొ ప్రచురించి డి. ఎస్. సి. 2024 వ్రాస్తున్న ఉర్దూ విద్యార్థుల కు స్థానిక కూబ్రా షాదిఖానా లో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్. ఎమ్. డీ ఫారుఖ్ తనయుడు టి. డీ. పి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాఫీజ్ మహమ్మద్ అంజద్ భాషా సిద్ధికి మాట్లాడుతూ ఉర్దూ విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్ కొరకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఉర్దూ డీ. ఐ హస్మోద్దీన్ మాట్లాడుతూ లాంగ్వేజ్ పండిట్ ఉర్దూ పోస్టులను భర్తీ చేసేందుకు ఉన్నత అధికారులు చర్యలు చేపట్టారని, మరియు సి. అబ్దుల్ అజీజ్ వ్రాసిన "స్కూల్ అసెంబ్లీ" పుస్తకాన్ని రాష్ట్ర సమగ్ర శిక్ష తరుపున ప్రచురించి రాష్ట్రం లోని ఉర్దూ పాఠశాలలకు ఉచితంగా పంపిణీ చేయుటకు నంద్యాల జిల్లా సమగ్ర శిక్ష తగు చర్యలు చేపట్టారని, ఈ పుస్తకం స్కూల్ అసెంబ్లీ లో విద్యార్థులకు మంచి మోరల్ వాల్యూస్ పెపేందుకు దొహద పడుతున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ రాష్ట్రం లో ఇప్పటి వరకు అందుబాటులో లేని జనరల్ నాలెడ్జ్ ఉర్దూ మెటీరియల్ ను ప్రముఖ ఉర్దూ రచయిత సి. అబ్దుల్ అజీజ్ తయారు చేయడం ఈ మెటీరియల్ ను హాఫీజ్ అంజద్ భాష సిద్దిఖి, మరియు మహమ్మద్ రఫి (19 వ వార్డు టిడిపి ఇంచార్జ్ షేక్ మున్నా) తమ స్వంత నిధుల తొ ప్రచురితమైన మెటీరియల్ ను ఉర్దూ మీడియం విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం హర్షం వ్యక్తం చేశారు..

నంద్యాల పట్టణంలో కార్పొరేట్ స్థాయిలో స్కూల్ ఏర్పాటు చేసి మైనారిటీ విద్యార్థులకు ఉచితంగా విద్య అందిస్తామని తెలిపారు..

ఆంధ్ర ప్రదేశ్ ఉర్దూ టిచర్స్ అసోసియేషన్ తరుపున హాఫిజ్ అంజద్ భాషా సిద్ధికి, మహమ్మద్ రఫి, మరియు రాష్ట్ర అత్యున్నత అవార్డు లైఫ్ టైమ్ అఛీవ్ మెంట్ అవార్డు గ్రహీత సి. అబ్దుల్ అజీజ్ ను ముఖ్య అతిథిలు చేతుల మీదుగా ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టి. డీ. పి నాయకులు, మిద్దె ఉసేని , సాయరాం రాయల్, ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టిచర్స్ అసోసియేషన్ నాయకులు అంజద్ షరీఫ్, ఫజ్లూర్ రెహమాన్, ఎన్. ఎమ్. ఇబ్రహీం, షమీమ్ బాను, ఇమాముల సంఘం నాయకులు పాల్గొన్నారు..

# 17న మంగళగిరి ఎయిమ్స్ కు రాష్ట్రపతి



గుంటూరు చీఫ్ బ్యూరో డిసెంబర్ 8 పల్లె వెలుగు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ నెల 17న ఏపీలో పర్యటించనున్నారు. గుంటూరు జిల్లాలోని మంగళగిరి ఎయిమ్స్ ప్రథమ స్నాతకోత్సవానికి హాజరై ప్రసంగిస్తారు. దీంతో అధికారులు పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా శీతాకాల విడిదిలో భాగంగా ముర్ము ఈ నెల 16 నుంచి 21 వరకు హైదరాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి భవన్లో బస చేయనున్నారు..

# ఏపీలో రేపు, ఎల్లుండి పింఛన్ల తనిఖీ

## పైలట్ ప్రాజెక్ట్ గా రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల తనిఖీలు

అమరావతి చీఫ్ బ్యూరో డిసెంబర్ 8 పల్లె వెలుగు ఏపీలో రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల తనిఖీని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందిగత ప్రభుత్వం హయాంలో దివ్యాంగులు, ఇతర కేటగిరీల్లో అనర్హులు లబ్ధి పొందుతున్నారని ఫిర్యాదులు రావడంతో చర్యలకు సిద్ధమైంది.లి తొలి విడతలో ఒక్కో గ్రామ, వార్డు సచివాలయ పరిధిలోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి రేపు, ఎల్లుండి అధికారులు వివరాలు సేకరించనున్నారు.లి ఇందుకోసం పక్క మండలానికి చెందిన సిబ్బందిని నియమించనుంది.ఒక్కో బృందం 40 మంది పింఛన్లను పరిశీలిస్తుంది.

# రైతులు ప్రీమియం చెల్లించాలి.

కొత్తపల్లి: డిసెంబర్ 8 పల్లె వెలుగు ఉద్యాన పంటలైన మామిడి. ఉల్లికి వాతావరణ ఆధారిత భీమా కోసం రైతులు ప్రీమియం చెల్లించాలని ఉద్యానశాఖ అధికారి కె.చందన సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు. మండలంలో ఉద్యాన వన పంటలు సాగుచేసుకొన్న ప్రతి రైతు పంటనష్టం జరిగినుప్పుడు పరిహారం పొందేందుకు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించుకోవాలన్నారు. వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల పంటనష్టం జరిగితే కేంద్రప్రభుత్వం అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి ద్వారా వాతావరణ ఆధారిత ఉద్యాన పంటలకు బీమాను అందిస్తుందన్నారు. అందుకోసం మామిడికి ఎకరాకు రూ.2250 చెల్లిస్తే రూ.45,000, ఉల్లి పంటకు ఎకరానికి రూ.90 ప్రీమియం చెల్లిస్తే రూ.45,000 పంటభీమా వర్తిప చేస్తుందని తెలిపారు. ఈ ప్రీమియం మొత్తాన్ని ఈనెల 15 తేదిలోపు రైతులు బ్యాంకు, కామన్ సర్వీస్ సెంటర్, మీసేవ, బీమా కంపెనీ నియమించిన మధ్యవర్తుల ద్వారా ప్రీమియం చెల్లించాలని చెప్పారు. రైతులు కూడా నేరుగా పీఎంఎఫ్ బీవై పోర్టల్ లో మొబైల్ నుంచి కూడా ప్రీమియం చెల్లించవచ్చునని వివరించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ప్రతి మానవుడికి మార్గదర్శి భగవద్గీత





కర్నూలు బ్యూరో . డిసెంబర్ 08 . పల్లె వెలుగు :ప్రతి మానవుడికి భగవద్గీత మార్గదర్శి అని, ప్రతి మానవుని జీవితంలో ఎదురయ్యే వడిదుడుకులను ఎలా అధిగమించాలో భగవద్గీత తెలుపుతుందని పరిపూర్ణ జీవితానికి భగవద్గీత ఎంతగానో తోడ్పడుతుందని ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జిల్లా కో- ఆర్డినేటర్ డాక్టర్ ఐ.శ్రీదేవి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని టి.జి.వి.కళాక్షేత్రం నందు భగవద్గీత శ్లోక కంఠస్థ పఠన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించి, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. లలిత కళా సమితి - టి.జి.వి.కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య మాట్లాడుతు బాల్యంలోనే ఇటువంటి విద్యను నేర్చుకోవడం వలన విద్యార్థులలో ధారణా శక్తి పెరుగుతుందని అన్నారు. పోటీలలో విజేతలు

6-7 తరగతులలో ప్రథమ జె.కృష్ణ, ద్వితీయ పవన్ కుమార్, తృతీయ పి. వీక్షశ్రీ, 8-9- తరతులకు గాను ప్రథమ భువన శ్రీ, ద్వితీయ శ్రీనిధి, తృతీయ శ్రీనిత్య, 18 సంవత్సరాల పైబడిన వారిలో ప్రథమ యం.సంగీత, ద్వితీయ బి.అపర్ణ, తృతీయ జి.శివన్న, 18 సంవత్సరాల లోపు వారిలో ప్రథమ బి. నాగ శర్వాణి, ద్వితీయ సి.తరుని విజేతలుగా నిలిచారు. వీరికి ప్రథమ 1000-00, ద్వితీయ 750-00, తృతీయ 500-00 నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని అందించారు. హాజరైన విద్యార్థులందరికీ శ్రీమద్రామాయణ సంగ్రహం పుస్తకాలను ప్రోత్సాహక బహుమతులుగా అందించారు. భగవద్గీత పోటీలకు హాజరైన వారందరికీ తరిగొండ వెంగమాంబ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పసుపులేటి నీలిమ ఆధ్వర్యంలో మహాప్రసాదం అందించారు. ఈ పోటీలకు న్యాయం నేతలుగా హెచ్ సీతామహాలక్ష్మి, డాక్టర్ కర్నాటి చంద్రమౌళిని, జోషి సువర్ణ, అనంత అనిల్, డాక్టర్ ఎస్ .దేవి దయానంద సింగ్, జి. భానోజీ రావు, ఎల్.శిరీష, సి. శ్రీకాంత్ బాబు, పసుపులేటి నీలిమ సేవలందించారు.

ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, అధ్యాపకులు వరలక్ష్మి, గరుడాద్రి వనజకుమారి, ఎ.శివ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతి పట్ల సంతాపం తెలిపిన మన్నే గౌతమ్ రెడ్డి



పల్లె వెలుగు డిసెంబర్ :08 డోన్ పట్టణం, చిగురుమానుపేటలో టిడిపి నాయకులు పెద్ద కాంత్, చిన్న కాంత్ అమ్మా మరణించడంతో తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి భౌతిక కాయాన్నికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# సిపిఎం జిల్లా రెండో మహాసభలో జయప్రదం చేయండి

జూపాడుబంగ్లా డిసెంబర్ 8 పల్లె వెలుగు ) నందికొట్కూరులో

సిపిఎం జిల్లా రెండో మహాసభలో జయప్రదం చేయాలని ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జీపు జాత నిర్వహించారు. జూపాడు బంగ్లా మండలం లోని పారుమంచాల, 80 బన్నూరు,బంగ్లా,తంగడంచ, మండ్లేము తదితర గ్రామాల లో జీప్ జాత నిర్వహిస్తూ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని సిపిఎం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జూపాడుబంగ్లా మండల కన్వీనర్ ఎం కర్ణ,రాము,శివ, ఎస్ఎఫ్ఐ నాయకులు హరి మిడుతూరు మండలం సిపిఎం మండల కార్యదర్శి పి ఓబులేసు,లింగస్వామి, మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు రైతు గిట్టుబాటు ధర వ్యవసాయ కూలీలకు కనీస వేతనం చట్టం చేయాలనే సంగీటీత రంగంలో పనిచేసే కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని నియోజకవర్గంలో ఉన్న మెట్ట ప్రాంతానికి ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రైవేట్ రంగంలో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని ఉపాధి హామీ పని చేసే కూలీలకు 200 రోజులు పని దినాలు రోజు కూలి 600 ఇవ్వాలి.తదితర అంశాలపై కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ ఎంఏ గాఫూర్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కే ప్రభాకర్ రెడ్డి, ధనలక్ష్మి, జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, ఈ బహిరంగ సభకు హాజరై ఈ సమస్యలపై రెండు రోజులు చర్చించి రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమిస్తామని రేపు నందికొట్కూరు పట్టణంలో జరిగే



బహిరంగ సభకు జూపాడు బంగ్లా మండలంలోని రైతులు వ్యవసాయ కూలీలు కార్మికులు కర్షకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు తెలిపారు.

# బీజేపి బలోపేతం నకు బూత్ కమిటి నాయకులు కృషి చేయాలి.

## డోన్ నియోజక వర్గం బీజేపి కన్వీనర్ రమణ.

బేతంచెర్ల డిసెంబర్ 8 పల్లె వెలుగు బేతంచెర్ల పట్టణం లోని బీజేపి కార్యాలయం నందు ఆదివారం నాడు బేతంచెర్ల మండలం లో ఉన్న బూత్ కమిటీల నాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశనికి బీజేపి డోన్ అసెంబ్లీ కన్వీనర్ ఎస్ రమణ హాజరై మాట్లాడుతూ మన దేశ ప్రధాన మంత్రి మోదీ సారథ్యంలో బీజేపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, పట్టణ,గ్రామాల లోని ప్రజలకు తెలియజేసి భారతీయ జనతా పార్టి ( బీజేపి ) ని బలోపితం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగ మోహన్, రవిశంకర్, మద్దిలేటీ తదితరులు పాల్గొన్నారు.



## సి ఎస్ ఐ చర్చి ఆవరణలో పేదలకు చీరలు పంపిణీ కార్యక్రమం

పల్లె వెలుగు డిసెంబర్ :08 డోన్ సీఎస్ఐ చర్చిలో రెవరెండ్ రాజేంద్రబాబు మరియు సామెల్ ల్యా%శీ% బట్ బాబు చేతుల మీదుగా ఆఫీసర్ ఆర్థిక సహాయముతో ప్రార్థన సమయం ఆధ్వర్యంలో పేదలకు చీరలు ఇచ్చి ఉన్నారు రెవరెండ్ రాజేంద్ర బాబు మాట్లాడుతూ సంతోషంగా జరుపుకునే క్రిస్మస్ పండుగకు పేదలను జ్ఞాపకం చేసుకొని పేదలకు సహాయం చేయడం ఎంతో గొప్ప విషయం ఏసుప్రభువు ఇదే కోరుకునేది ప్రతి మనిషిలో దైవాన్ని చూడాలని కష్టాలలో ఉన్న వ్యక్తులకు సహాయం చేయాలని క్రీస్తు ప్రేమను పంచాలని ప్రార్థన సమయం ద్వారా జాన ప్రభాకరు మంచి కార్యక్రమాలు చేస్తున్నాడని జాన ప్రభాకర్ ని ఈ సందర్భాగా అభినందించినాడు.



# షికారి పేటలో పోలీసులు కార్డెన్ సెర్చ్.. 1000 బెల్లం ధ్వంశం.

**60 లీటర్ల నాటు సారా స్వాధీనం.**

**నాటు సార బిందెలు కలిగిన వ్యక్తిపై కేసు నమోదు.**

**నాటు సార తయారు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు.**



నందికొట్కూరు డిసెంబర్ 8 పల్లె వెలుగు ) పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలైన నాటుసారా తయారీ , విక్రయాలు కొనసాగించిన అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని అర్బన్ సీఐ వై ప్రవీణ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.ఆదివారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అర్బన్ సీఐ వై ప్రవీణ్ కుమార్ రెడ్డి , ఎస్సైలు చంద్రశేఖర్, సురేష్, ఓబులేష్ మరియు పోలీస్ సిబ్బందితో కలిసి పట్టణంలోనే నీలి షికారి పేటలో పోలీసుల కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ దాడుల్లో 31 ప్లాస్టిక్ డ్రమ్ముల్లో నిలువగా ఉన్న వేయి లీటర్ల ఊటను, మరియు అరవై లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకోవడం జరిగిందని సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అదేవిధంగా సికారి పేటకు చెందిన లవ్ జి అనే వ్యక్తి ఫై కేసు నమోదు చేయడం నమోదు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగింది అన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరు పాల్పడిన చట్టపరంగా వారిపై చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## నందికొట్కూరు పట్టణంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ప్రారంభం.




నందికొట్కూరు డిసెంబర్ 8 పల్లె వెలుగు) నందికొట్కూరు పట్టణంలో మిడుతూరు రోడ్డు మార్గంలో నూతన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ యజమానులు తమ్మడపల్లె విక్టర్ శేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ బేబీ, కౌన్సిలర్ మందాడి వాణి హాజరయ్యారు. అనంతరం వారు నూతనంగా ఏర్పాటుచేసిన ఇండియన్ పెట్రోల్ బంకును ప్రారంభోత్సవం చేశారు. కమిషనర్ను మరియు కౌన్సిలర్ ను పెట్రోల్ బంక్ యజమాని కుటుంబ సభ్యులు శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్సై జాన్, టిడిపి నాయకులు మందాడి రవీంద్రారెడ్డి, రజిని కుమార్ రెడ్డి, శ్రీరామ టాకీస్ రామిరెడ్డి మరియు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## రికెట్ టోర్నమెంట్ కు ఎమ్మెల్యే ను ఆహ్వానించిన ఏబీఎం పాలెం టీడీపీ నాయకులు.



నందికొట్కూర్ డిసెంబర్ 8 పల్లె వెలుగు) నందికొట్కూరు పట్టణంలోని ఏబీయం పాలెం చెందిన టిడిపి సీనియర్ నాయకులు నిమ్మకాయల మోహన్, కౌన్సిలర్ చిన్న రాజు, వార్డ్ ఇన్చార్జి కళాకర్, సన్నీ , తెలుగు యువత నాయకులు ప్రేమ్ కుమార్ తదితరులు ఆదివారం నందికొట్కూరు మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బేగా వారు ఏబీయం సంఘం ఆధ్వర్యంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించబోయే క్రికెట్ టోర్నమెంట్ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఆయనను వారు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏబీయం పాలెం కు చెందిన యూత్ ప్రేమ్, ప్రమోద్, రాజ్ కుమార్, విషు?, శరత్, వంశి, లాలు, ప్రదీప్, ఏసేపు, ప్రవీణ్, చిన్న వంశీ, రాజు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం మీకోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



తిరుపతి చీఫ్ బ్యూరో డిసెంబర్ 9 పల్లె వెలుగు సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## సమయానికి స్పందించిన " రక్తదాత" కు అభినందనలు

### రఘురామూర్తి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు.



నందికొట్కూర్ డిసెంబర్ 8 పల్లె వెలుగు అనారోగ్యంతో అస్వస్థతకు గురైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురాంమూర్తి మాత ృమూర్తి ని గురువారం కర్నూల్ లోని ఓ వైద్యశాలలో చేర్పించారు.వైద్యులు రక్తం అవసరం అవుతుందని చెప్పడంతో మిడుతూర్ మండలం పైపాలెం గ్రామానికి చెందిన కురువ వెంకటేశ్వర్లు తక్షణమే స్పందించి రక్తదానం చేశారు.అత్యవసర సమయంలో స్పందించి రక్తదానం చేయడం పట్ల రఘురామ్ మూర్తి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ విషయమై రఘురామమూర్తి మాట్లాడుతూ ఆపద సమయంలో రక్తదానం చేసి ఆదుకున్న కురువ వెంకటేశ్వర్లు సహాయం మరువలేనిదని, అదేవిధంగా సిపిఐ సీనియర్ నాయకులు జగన్నాథం మానవతా ద ృక్పథంతో స్పందించి మెరుగైన వైద్యం అందించేలా, ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి సహకారం అందించడం పట్ల ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొంగర శ్రీనివాసులు, ఏఐటీయూసీ నాయకులు చందా నాగేశ్వరరావు లు రెండు రోజులపాటు మనోధైర్యం కోల్పోకుండా సహాయ సహకారాలు అందజేయడం పట్ల ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.

## జీలుగుమిల్లి ఉప తహాశీల్దార్ పై వేటు..

ఏలూరు జిల్లా: జీలుగుమిల్లి.. జీలుగుమిల్లి ఉప తహాశీల్దార్ బి.సందీప్ను సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వులు వచ్చినట్లు ఇన్చార్జ్ తహాశీల్దార్ కె. స్లీవజోజి తెలిపారు. జాతీయ రహదారి విస్తరణకు సంబంధించి భూ సేకరణలో భూములకు సంబంధించి అవినీతికి పాల్పడినట్లు తేలడంతో కలెక్టర్ కె. వెట్రిసెల్వి సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నికల బదిలీల అనంతరం ఇన్చార్జ్ తహాశీల్దార్గా నాలుగు నెలల పాటు విధులు నిర్వహించిన సందీప్ అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. మండలంలో పెండింగ్లో ఉన్న గిరిజనేతర భూములకు, అదేవిధంగా ప్రభుత్వ అధికారులు కొన్న భూములకు, బోర్ సర్టిఫికెట్లు సైతం కార్యాలయంలోని ఓ మహిళ ఉద్యోగి తో కలిసి అక్రమంగా ఆన్లైన్లు చేసినట్లు ఇటీవల జిల్లా కలెక్టర్కి పలువురు ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. వీటిపై కూడా పూర్తి స్థాయి విచారణ చేసి దీనికి సహకరించిన కిందిస్థాయి ఉద్యోగులపై కూడా చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు అధికారులను కోరారు.

## బ్రాహ్మణపల్లి సమీపంలో చెట్టును ఢీకొన్న కారు నలుగురు మృతి నలుగురికి తీవ్ర గాయాలు

పల్నాడు చీఫ్ బ్యూరో డిసెంబర్ 8 పల్లె వెలుగు జీవితంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో ఎవరు ఊహించలేరు మరి ముఖ్యంగా రోడ్డు మీద ప్రయాణం చేసేటప్పుడు ఎటువైపు నుంచి ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది మనం బాగానే వాహనం నడుపుతున్న ఇతరులు ఏ విధంగా వాహనాన్ని డ్రైవ్ చేస్తున్నారు చెప్పలేని పరిస్థితి ఎన్ని జాగ్రత్తలు తీసుకొని ప్రయాణం చేస్తున్న కొన్నిసార్లు ఇతరులు చేసిన తప్పులకు ఎందరో అమాయకులు బలి అవుతున్నారు. తాజాగా ఆ వ్యక్తి నూతనంగా కారును కొనుగోలు చేశాడు కుటుంబ సభ్యులతో కలిసి పుణ్యక్షేత్రంలో దర్శించమని ఇంటికి తిరిగి ప్రయాణమయ్యాడు కానీ అప్పటివరకు సంతోషంగా గడిపిన వారిని ఊహించని రోడ్డు ప్రమాదం చిన్న భిన్నం చేసింది ఈ ఘటన పల్నాడు జిల్లా లో చోటు చేసుకుంది పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి సమీపంలో ఒక కారు చెట్టును ఢీకొట్టింది ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మ ృతి చెందారు మరో నలుగురికి గాయాలయ్యాయి పోలీసులు సమాచారం అందగానే ప్రమాద స్థలానికి చేరుకొని పోలీసులు సహాయ చర్యలు చేపట్టారు బాధితులను చికిత్స నిమిత్తం పిడుగురాళ్ల ఆసుపత్రించారు మ ృతులూరు నెల్లూరు జిల్లా కావలి మండలం సిరిపురం వాసులుగా పోలీసులు గుర్తించారు వారు తుళ్లూరు సురేష్ వనిత యోగులు వెంకటేశ్వర్లు అని తెలిపారు తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఈ ఘటన జరిగినది ఘటన స్థలాన్ని పల్నాడు ఎస్పి శ్రీనివాసరావు పరిస్థితి ఇచ్చారు డ్రైవర్ నిద్ర మత్తు వల్లే రోడ్డు ప్రమాదం జరిగిందని ఆయన తెలిపారు నిద్రమత్తులో కారు చెట్టును ఢీకొట్టినట్టు డ్రైవర్ తెలిపారని పేర్కొన్నారు ఎస్సై మోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుంటే తెలిపారు నలుగురు కుటుంబ సభ్యులు మ ృతి చెందిన వార్త తెలియగానే ఆ గ్రామంలో విషాదఛయలు నెలకొన్నాయి



## భాష దూదేకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి,



ఆత్మకూరు డిసెంబర్ 8 పల్లె వెలుగు ముస్లిం మైనార్టీలకు చెందిన భాష దూదేకులనుక్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చి వారి సంక్షేమఅభివ ృద్ధికిప్రభుత్వాలు క ృషి చేయాలని దూదేకుల సంఘం మాజీ చైర్మన్ డాక్టర్ బాబన్ నాయకులు కల్లూరి పెద్ద మస్తాలయ్యలు కోరారు, ఆదివారం పట్టణంలోని మార్కెట్ యార్డులో దూదేకుల సంఘం నాయకులు కేపీ మస్తానయ్య ఆధ్వర్యంలో దూదేకుల భాషల సంఘం సమావేశాన్ని నిర్వహించారు, భాష దూదేకులను ఎస్సీ జాబితాలో చేర్చడం వల్ల ప్రతి కుటుంబం బాగుపడుతుందని వారి సంక్షేమ అభివ ృద్ధి సాధ్యమవుతుందని ఈ విషయాన్ని ప్రభుత్వాలు ఆలోచించాలని కోరారు, దూదేకుల భాషలు ఎలాంటి ఉపాధి లేక ఆర్థికంగా వెనుకబడి కుటుంబం పోషించుకునే స్తోమత లేక దుర్భార జీవితాలను అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, వీరిని ఎస్సీ జాబితాలో చేర్చడం ద్వారా రిజర్వేషన్లు వర్తించి అన్ని రంగాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్ని కుటుంబాలలో వెలుగులు నింపే ప్రభుత్వాలు భాష దూదేకుల కుటుంబాలను కూడా ఆదుకోవాలని కోరారు, ప్రభుత్వాలు అందించే పథకాలను హక్కులను సాధించుకు నెందుకు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని దూదేకుల భాష కుటుంబాల ముందు తరాలకు మేలు చేకూర్చేలా పోరాటాలు చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిద్దయ్య, అబ్దుల్ రజాక్, ఖాజా హుస్సేన్, మౌలాలి, మాలిక్ శాలు భాష, ఇస్మాయిల్, మల్ల సామి, టైలర్ హుస్సేన్, పెద్ద స్వామి పీర్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు,

## మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలి.



నందికొట్కూరు డిసెంబర్ 8 పల్లె వెలుగు మున్సిపల్ కార్యాలయం నందు పనిచేస్తున్న కాంట్రాక్ట్ మరి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇవ్వాలని, జీవో నెంబర్ 36 ప్రకారం వాటర్ మెన్స్ వర్క్ ఇన్స్పెక్టర్, డ్రైవర్స్, ఎలక్ట్రీషన్లు, పంపు హౌస్ ఆపరేటర్లు స్కిల్ మరియు సెమిస్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని మున్సిపల్ కార్యక్రమంలో వివిధ భాగాలు పనిచేసిన కార్మికులు డిమాండ్ చేశారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు సర్వర్ ఖాన్, పరమేష్, శివ, సుబ్బయ్య, చాంద్ భాషా, నాగరాజు, శ్రీనివాసులు, శ్రీరాములు, ఇబ్రహీం, మస్తాన్ రామయ్య తదితరులు పాల్గొన్నారు

## రెండు వర్గాల హిజ్రాల మధ్య బేతంచెర్ల పట్టణంలో ఘర్షణ.

బేతంచెర్ల డిసెంబర్ 8పల్లె వెలుగు బేతంచర్ల పట్టణం కొత్త బస్టాండ్ సమీపంలో ఆదివారం నాడు రెండు వర్గాల హిజ్రాల మధ్యన బలంగా కొట్లాట జరిగింది. బేతంచర్లకు చెందిన హిజ్రా వర్గం వారు, నంద్యాల నుండి వచ్చిన హిజ్రా వర్గం వారితో ఘర్షణకు దిగారు.నంద్యాల నుండి వచ్చిన హిజ్రాలు బేతంచెర్ల లో డబ్బులు వసూలు చేయకూడదని, స్థానిక హిజ్రాల మధ్య వాగ్వాదానికి దిగారు.ఘర్శన పడుతున్న హిజ్రాలను చూసిన పట్టణ వాసులు బేతంచెర్ల పోలీసు వారికి తెలిపారు. విషయం తెలుసుకున్న బేతంచెర్ల ఎస్సై రమేష్ బాబు ఘటన స్థలానికి చేరుకొని, ఇరువర్గాలను చెదరగొట్టారు.దీంతో ఘర్షణ సద్దుమణిగింది.ఏది ఏమైనా మండలంలోని రైల్వే గేట్ల వద్ద,ప్రధాన రహదారులలో ఉన్న స్పీడ్ బ్రేకర్ల వద్ద, హిజ్రాలు వాహన దారుల వాహనాలు ఆపి డబ్బులు వసూలు చేసుకుంటున్నారు.ఎక్కువ భాగం యువకులను డబ్బులు ఇవ్వాల్సిందే అని పట్టుబడుతున్నారు. కాబట్టి సంబంధిత పోలీసు అధికారులు వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరు కొను తున్నారు.



# డ్రగ్స్ మీ ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది: జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు



**తిరుపతి చీఫ్ బ్యూరో 8 పల్లె వెలుగు** :డ్రగ్స్ వ్యతిరేకంగా నిర్వహించిన వీ రన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పిఎల్ సుబ్బరాయుడు పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు ఈ వీ రన్ ఫర్ తిరుపతి కార్యక్రమం యూనివర్సిటీ తారకరామా స్టేడియం నుండి తాటి తోపు అక్కడ నుండి తారకరామా స్టేడియం వరకు కొనసాగిందిఈకార్యక్రమం ముఖ్య ఉద్దేశం యువతీ యువకులు ఎలా ఉండాలి ఏ విధంగా భవిష్యత్తును,సమాజ భవిష్యత్తుని ఎలా నిర్మించుకోవాలి అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందనీ, మనము శారీరక ద ృఢత్వం ఉంటేనే, మానసికంగా ఆరోగ్యంగా ఉంటామన్నారు .

మనము మానసికంగా ఉండగలిగితే సమాజాన్ని కూడా మానసికంగా ఉంచగలుగుతామనీ ఎస్పీ అన్నారు.ఈనాడు సమాజంలో యువతీ యువకులు అనేకమైన సమస్యలను ఎదుర్కొంటున్నా రు, వాటిలో ముఖ్యంగా డ్రగ్స్ ఒకటి మరియు సైబర్ క్రైమ్ కానీ, ఈ మధ్యకాలంలో చిన్నపిల్లలు విద్యార్థినులు మహిళలు పై కూడా అఘాయిత్యాలు జరుగుతున్నాయి, చాలా చాలా సమస్యలను మనం ఇప్పట్లో ఎదుర్కొంటున్నాం ఇవన్నీ కూడా మనం అనుకుంటే రూపుమాపలేనిది ఏమీ కాదు, కాబట్టి మీరందరూ దీనిపై ఒక ఉద్యమం చేయాలి ఇలాంటివిని సమాజం నుండి పారద్రోలాలి అనే ఉద్దేశంతో ముందుకెళుతున్నాం. ప్రభుత్వం ఎన్నొ విధాలుగా ప్రయత్నాలు చేస్తూనే ఉంది, అందులో భాగంగానే మీ అందరూ కూడా ఈ మంచి కార్యక్రమానికి హాజరయ్యారు, మీ సహకారం ఉంటేనే డ్రగ్స్ లేని తిరుపతిగా అదే విధంగా ఎటువంటి క్రైమ్ లేని జిల్లాగా నిర్మించడానికి అందరూ సహకరించండి కోరుకుంటున్నానని ఎస్పీ అన్నారు డ్రగ్స్‌కు దూరంగా ఉండటం యొక్క ప్రాముఖ్యతను తెలిపారు డ్రగ్స్ మీ ఆరోగ్యానికి హాని కలిగించడమే కాకుండా మీ సంబంధాలు, విద్య మరియు భవిష్యత్తును కూడా ప్రభావితంచేసిఅంధకారంలోకితీసుకెళు ృతుందనివిద్యార్థులు వారి శిఖరాన్ని వారి భవిష్యత్తును ఎంచుకోవడం చాలా అవసరం. లక్ష్యాలు మరియు ఆశయాలపై ద ృష్టి కేంద్రీకరించాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను ఆని వీటిని సాధించకుండా డ్రగ్స్ వెట్కపుమీద ృష్టిమరల్చనివ్వవద్దని విజ్ఞప్తి చేశారుయువతి యువకులు గుర్తుంచుకోండి, మీకు డ్రగ్స్‌కు నో చెప్పే అధికారం ఉంది యు మరియు ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవితానికి, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకుఅవకాసం ఉంది కావున మనమందరం కలిసికట్టుగా క ృషి చేద్దాం, డ్రగ్స్ వ్యతిరేకంగా ఉద్యమం ఉధ ృతం చెసి డ్రగ్స్ రహిత తిరుపతి జిల్లా గా మారుద్దమనీ కోరారు.వి రన్ ఫర్ తిరుపతి 10%ని,5ని,2ని% లో పాల్గొని ప్రతిభ కనబరిచిన విజేతలకు మెడల్స్, జ్ఞాపికలను జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు మరియు నిర్వాహకులు చేతులమీదుగా ప్రదానం చేశారుఈ కార్ర్యమంలో ఎస్వీయు విసి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఏపీ చైర్మన్ రవి నాయుడు,

ఈగల్ ఎస్పీ శ్రీ నగేష్ తిరుపతి అదనపు ఎస్పీలు శాంతిభద్రతలు రవి మనోహర్ ఆచారి, క్రైమ్ నాగభూషణం,సాయుడదలం శ్రీనివాసులు, డిఎస్పి లు ఎస్బి గిరిధర, వెంకటనారాయణ తిరుపతి,చంద్రగిరి ప్రసాద్ మరియు అధికారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసీపీకి గుడ్ బై చెప్పనున్న మాజీ మంత్రి సుచరిత..!



**గుంటూరు చీఫ్ బ్యూరో డిసెంబర్ 8 పల్లె వెలుగు** గత ఎన్నికల్లో సుచరిత భర్తకు బాపట్ల ఎంపీ సీటు ఇస్తారని మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆఫర్ చేశారు. కానీ ఎన్నికల్లో ఆయనకు టికెట్ ఇవ్వలేదు. సుచరితకు సైతం సొంత నియోజకవర్గం ప్రతిపాడు సీటు దక్కలేదు.

ఆమెను తాడికొండ నుంచి పోటీ చేయించారు. దీంతో ఘోర పరాజయం ఎదురైంది.

అప్పటినుంచి ఆమె తీవ్ర మన స్థాపంతోగడుపుతున్నారు..
మరోవైపు తాడికొండకు కొత్త వ్యక్తిని ఇన్చార్జిగా జగన్ నియమించారు . అటు ప్రత్తిపాడు నియోజకవర్గ బాధ్యతలు కూడా వేరొకరికి అప్పగించారు. దీంతో సుచరిత పార్టీలో ఉండడం కంటే బయటకు వెళ్ళిపోవడమే మేలన్న నిర?యానికి వచ్చినట్లు తెలుస్తోంది.దీనిపై ఆమె సీరియస్ గా ఆలోచిస్తున్నట్లు సమాచారం.టిడిపిలో కానీ, జనసేనలో కానీ చేరతారని ప్రచారం నడుస్తోంది. మరి ఎలాంటి నిర?యం తీసుకుంటారో చూడాలి...

# వివాహ వేడుకలో ఎమ్మెల్యే



**వెలుగోడు డిసెంబర్ 08 పల్లె వెలుగు** వెలుగోడు మండలం అబ్దుల్లాపురం గ్రామంలో జరిగిన నందమ్మగారి వెంకట్రామిరెడ్డి కుమార్తె ఇంద్రాణి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారు.

# సీమ ఖ్యాతిని చాటేలా జిల్లా రచయితల సంఘం మహా సభలు

## ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

**కడప చీఫ్ బ్యూరో డిసెంబర్ 8 పల్లె వెలుగు**

2025 ఫిబ్రవరి 8.9 తేదీలలో నిర్వహించబోయే వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం మహాసభలకు సంబంధించి సన్నాహక సమావేశాన్ని ఈరోజు కడపలో

సిపి బ్రౌన్ గ్రంథాలయంలో నిర్వహించారు.

వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో

ఆయన మాట్లాడుతూ 2025 ఫిబ్రవరి 8 ,9 తేదీలలో చేయబోయే

జిల్లా రచయితల సంఘం మహా సభలు రాయలసీమ సాంస్కృతిక సాహిత్య ఖ్యాతిని చాటేలా నిర్వహిస్తామన్నారు.

ఈ సమావేశాలకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుని,

మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగార్జున రెడ్డి ,

పూర్వ అధికార భాషా సంఘం అధ్యక్షులు మండలి బుద్ధప్రసాద్ ని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

ఈ మహాసభల్లో రాయలసీమ సాహిత్య అధ్యయనంపై సదస్సులు, కవి సమ్మేళనాలు, సాంస్క ృతిక కార్యక్రమాలు ఉంటాయని ముఖ్యంగా ఈ మహాసభలలో యువతకు , విద్యార్థులకు అధిక ప్రాధాన్యం ఉంటుందని అన్నారు.

ఈ సదస్సులకు శలాక రఘునాధ శర్మ, కొలకలూరి ఇనాక్ ,బేతవోలు రామబ్రహ్మం, కసిరెడ్డి వెంకటరెడ్డి , కాత్యాయని విద్మహే లాంటి ప్రముఖ సాహితీ వేత్తలను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు.

ఈ సందరరేగా జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి

జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైయస్సార్ జిల్లా రచయితల సంఘం రెండవ మహాసభలను ఏ విధంగా నిర్వహించాలో కార్యక్రమా విధివిధానాలను తెలియజేస్తూ సభ్యులకు దిశ నిర్దేశం చేసాడు.





జిల్లా రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు షేక్ హుస్సేన్ సత్యాగ్ని,

ప్రధాన కార్యదర్శి జింకాసుబ్రహ్మణ్యం ,

సంయుక్త కార్యదర్శులు డా భూతపురి గోపాలక ృష? శాస్త్రి ,

డా. పొదిలి నాగరాజు ,, భూమిరెడ్డి స్వరూప రాణి, కోశాధికారి డా. రెడ్డి శేఖర్ రెడ్డి,సభ్యులు డా.జి.వి.సాయి ప్రసాద్,డా. వెల్లాల వెంకటేశ్వర చారి , డా. తవ్వా వెంకటయ్య ,, డా.అనుగూరు చంద్రశేఖర్ రెడ్డి,

,డా. పెద్దిరెడ్డి నీలవేణి, పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు షేక్ హుస్సేన్ సత్యాగ్ని దంపతులను జిల్లా రచయితల సంఘ అధ్యక్షులతోపాటు సభ్యులందరూ ఘనంగా సత్కరించారు.

# ప్రభుత్వ చీఫ్ విప్ జీవి గారికి ఘన సన్మానం.




**గుంటూరు చీఫ్ బ్యూరో డిసెంబర్ 8 పల్లె వెలుగు** గుంటూరు పట్టణంలోని అరండల్ పేటలో గల కమ్మ హాస్టల్ లో ఆదివారం సాయంత్రం ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ఆంజనేయులకుఘన సన్మానం చేశారు. ఏపీ అసెంబ్లీ చీఫ్ విప్ గా నియమితులైన జీవి ని కమ్మ హాస్టల్ కమిటీ, కమ్మ సేవా సమితి పెద్దలు, జీవి స్నేహితులు సాదరంగా ఆహ్వానించి సన్మాన కార్యక్రమంచేపట్టారు. ఈ సందరరేగా కమ్మ హాస్టల్ విద్యార్థులు ఆంజనేయులు ని కలిసి వారి సంతోషాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో హాస్టల్ నిర్వహణ కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

# పార్టీ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి



## నాయకులకు నిర్దేశించిన ఎమ్మెల్యే సత్యానందరావు

**కాకినాడ చీఫ్ బ్యూరో డిసెంబర్ 8 పల్లె వెలుగు** పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు ఆసరాగా నిలిచే తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నిర్దేశించారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు,రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామక ృష? పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు వారి కుటుంబ సభ్యుల పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసాగా ఉండేందుకు సభ్యత్వం చాలా ముఖ్యమని అన్నారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వం 100 రూపాయలు చెల్లించి తీసుకుంటే 5 లక్షల ప్రమాద బీమా, పిల్లల చదువుకి ఆర్థిక సాయం, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు వంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం అవ్వడానికి పార్టీ కుటుంబ సభ్యులంతా కలిసి క ృషి చేయాలని సత్యానందరావు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై దాడులు ఏడుగురు అరెస్టు 4300 రూపాయలు స్వాధీనం ఎస్సై రామకృష?



**జంగారెడ్డిగూడెం చీఫ్ బ్యూరో డిసెంబర్ 8 పల్లె వెలుగు** జంగారెడ్డిగూడెం డిఎస్పి యు రవిచంద్ర జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్ క ృష? బాబు యొక్క ఆదేశాలపై లక్కవరం ఎస్ఐ రామక ృష? కు రాబడిన సమాచారం మేరకు లక్కవరం ఎస్ఐ మరియు పోలీస్ సిబ్బందితో కలిసి ఆదివారం నాడు లక్కవరం గ్రామంలో పేకాట శిబిరం పై దాడులు చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి 4300 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై లక్కవరం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లుగా లక్కవరం ఎస్సై రామక ృష? తెలిపారు

ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ లక్కవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు గాని జూద కార్యకలాపాలకు గాని, పేకాట కోడిపందాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా కోడిపందాలు పేకాటల యొక్క సమాచారాన్ని డయల్ 112 కు గాని లక్కవరం ఎస్ఐ నెంబర్ 9440796629 కు సమాచారాన్ని అందించాలని పచ్చని పల్లె సీమ లలో కుటుంబాల యొక్క ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేసే జూద లకు దూరంగా ఉండాలని అటువంటి వారి యొక్క ఆటలు సాగనివ్వకుండా పోలీసు వారు తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ రామక ృష? కోరారు

# దిక్కులేని అభాగ్యులకు అన్నదానం

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 08 . పల్లె వెలుగు :** భాను స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు లయన్ ధనాల రవికాంత్ బాబు ఆధ్వర్యంలో ధనాల అభినయ్ జన్మదినం సందరరేగా ఆదివారం రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న దిక్కులేని అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ చెన్నయ్య రిటైర్డ్ రైల్వే ఇంజనీర్ కి నా క ృతజ్ఞతలు తెలిపారు.పేదలను అక్కున చేర్చు కోవడమే భాను సంస్థ లక్ష్యం లయన్ ధనాల రవికాంత్ బాబు అన్నారు.ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాతలు దేవరగుట్టు మాబు బాష , ధనాల గంగరాజు , వీరికి నా హ ృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు ధనాల అఖిల్ ,ధనాల శ్వేత అనూష తదితరులు పాల్గొన్నారు.









**సాలూరు చీఫ్ బ్యూరో డిసెంబర్ 8 పల్లె వెలుగు** సాలూరు పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సంధ్యారాణి .63 లక్షల వ్యయంతో అఫిషియల్ కాలనీ, శివాజీ సెంటర్, గొల్లవీధి, మరియు 6,7,8 వార్డుల డ్రైన్స్, రోడ్లులకు మంత్రి సంధ్యారాణి శంకుస్థాపనలు చేశారు

ఎన్నో ఏళ్ల కలగా మిగిలిన డ్రైన్స్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సంధ్యారాణి కి అభినందనలు తెలిపిన 6,7 వార్డుల మహిళలు. పట్టణంలో నీళ్ళు లేని వీధులలో త్వరలోనే పైలట్ వాటర్ స్కీమ్స్ నిర్మిస్తామన్నారు శ్యామలాంబ అమ్మవారి జాతరకు ముందుగానే పట్టణంలో అవసరమైన ప్రదేశాల్లో రోడ్లు, మరుగుదొడ్లు, మంచినీరు

ఇబ్బందులు లేకుండా చేస్తాం మంత్రి సంధ్యారాణి 8 వ వార్డులో స్వయంగా జెసిబి వాహనం నడిపి ఆమె పనులు ప్రారంభించారు







## మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ చేసిన మంత్రి పార్ధసారది



**విజయవాడ చీఫ్ బ్యూరో డిసెంబర్ 8 పల్లె వెలుగు** కృషా? జిల్లా ఉయ్యూరు మండలం రాజు పేటలో క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మన్యం వీరుడు అల్లూరి.సీతారామరాజు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర గృహనిర్మాణం సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు.పార్ధసారధి కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ శ్రీనివాస వర్మ ,రాష్ట్ర గనుల శాఖ మంత్రి శ్రీ కొల్లు.రవీంద్ర ,పెనుమలూరు శాసన సభ్యులు, బోడే.ప్రసాద్ ,మాజీ శాసనమండలి సభ్యులు శ్రీ సోము.వీరరాజు పాల్గొని అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర సమరయోధుడని మన్యం ప్రజల గుండెల్లో దైవంగా భావించి యోధుడుగా అల్లూరి సీతారామరాజు నిలిచిపోయారని బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించి సైతం లెక్కచేయక గిరిజనుల కోసం అహర్నిశలు పనిచేశారని వారి ఆశయ సాధనకు అందరూ కట్టుబడి ఉండాలని ఆయన అల్లూరి




సీతారామరాజు విగ్రహావిష్కరణ ఆవిష్కరణ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని వక్తలు అన్నారు కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు





## పృథ్వీ శ్రీచక్ర పంచాయతన పూజలో జిల్లా కలెక్టర్



**భీమవరం చీఫ్ బ్యూరో డిసెంబర్ 8, పల్లె వెలుగు** పృథ్వీ శ్రీచక్ర పంచాయతన పూజలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారుఆదివారం శ్రీ మావుళ్ళమ్మ ఆలయములో "పృథ్వీ శ్రీ చక్రము" వేసి, శ్రీ చక్రార్చన పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హైదరాబాద్ ,"నవ గోపికా సంఘం" వారితో ఏర్పాటు చేయించడం జరిగినది. అనంతరం శ్రీ దేవి ఖడ్గమాల, ఆ తదుపరి శ్రీ లలిత సహస్ర నామ పారాయణం కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగింది. ఈ పూజ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా పాల్గొన్నారు. ఈ పూజల ప్రతిఫలంగా జిల్లాకు అన్ని విధాల మంచి చేకూరుతుందని ఆకాంక్షించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కి దేవస్థానం ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లిఖార్జున శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు ఆశీర్వచనాలు పలకగా, ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేషవస్త్రం, ప్రసాదాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్, దేవదాయ ధర్మదాయ అసిస్టెంట్ కమిషనర్ ఇ.వి సుబ్బారావు, ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లిఖార్జున శర్మ, తనిఖీదారు వి.వెంకటేశ్వరావు, నవ గోపికా సంఘం ప్రతినిధులు కె.సుజాత, యు.నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## మైలవరం నియోజకవర్గంలో 50 వేల టీడీపీ సభ్యత్వాలు పూర్తి.

### ఉద్యమ స్పూర్తితో టీడీపీ సభ్యత్వ నమోదు. టీడీపీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపిన కృష?ప్రసాదు

**ఎన్టీఆర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 8 పల్లె వెలుగు**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వర్యులునారాచంద్రబాబునాయుడు , టీడీపీ జాతీయ కార్యదర్శి, మంత్రి వర్యులు నారా లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మైలవరం నియోజకవర్గంలో 50 వేల మైలురాయిని దాటింది. సభ్యత్వ నమోదు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష?ప్రసాదు పిలుపు మేరకు పార్టీ శ్రేణులు ఎంతో ఉత్సాహంగా సభ్యత్వ నమోదులోపాల్గొంటున్నారు.ఈ సందర్రేగా ఎమ్మెల్యే కృష?ప్రసాదు మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు అందరూ సమన్వయంతో పని చేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. ఈ



కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలన్నారు. విస్తృతంగా టీడీపీ సభ్యత్వాలను నమోదు చేయించాలన్నారు.

టీడీపీ సభ్యత్వం నమోదులో రూ.లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం ఇస్తున్నారు. రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి, గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమా సదుపాయాన్ని రూ.5 లక్షలకు పెంచారు. దీంతో పాటు కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తున్నారు.

వాట్సాప్, టెలిగ్రామ్, ఆన్ లైన్ లో టీడీపీ మెంబర్ షిప్ పొందవచ్చు. అలాగే రెన్యువల్ చేసుకోవచ్చున్నారు. టీడీపీ సభ్యత్వాన్ని మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ నుంచి... వాట్సాప్ ద్వారా అయితే %ష్ట్రజూం://ఎఱ.శ్రీఎ/4వఖ2ాయి%5 లింక్ ను, టెలిగ్రామ్ ద్వారా అయితే %ష్ట్రజూం:ๆ/.ఎవ/వీఎఱూబిఎశీ% లింక్ ను లేదా %ష్ట్రజూం:ๆ/వశ్రీబస్త్రబఎవయిఎ.శీతీస్త్ర/ఎవఎఎవతీంష్ట్ర ఱజూ%-2024-26/ వెబ్ సైట్ లింక్ ద్వారా ఆన్ లైన్ లో నమోదు చేసుకోవచ్చు. పాత సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవచ్చు.



## ఉప తాసిల్దార్ బుర్ర సందీప్ గౌడ్ సస్పెండ్

**ఏలూరు చీఫ్ బ్యూరో డిసెంబర్ 8 పల్లె వెలుగు**

జీలుగుమిల్లి ఉప తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న బొర్రా.సందీప్ గౌడ్ సస్పెండ్ చేశారుఇన్చార్జి తహశీల్దార్ గా పని చేసిన నాలుగు నెలల కాలంలో కింది స్థాయి మహిళ ఉద్యోగి తో కలిసి పెద్ద మొత్తంలో అవినీతి కి పాల్పడటం తో సస్పెండ్ చేసినట్లు సమాచారం.

## ఆ దాడులపై మౌనం ఎందుకు?

ఇటీవల కాలంలో రెండు అంశాలు నన్ను, ఈ దేశంలో లౌకిక తత్వం వర్ధిల్లాలని కోరుకుంటున్న అనేక మందిని విచలితులని చేశాయి. ఒకటి%--% సంఘ్ పరివారీయులు అజ్మీర్ దర్గాపై కేసు వేయడం, రెండవది%--% బంగ్లాదేశ్‌లో హిందూ మత మైనారిటీలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఫాసిస్ట్ దాడులపై సంఘ్ పరివారీయులు తప్ప లౌకిక వాదులు గానీ, మత మైనారిటీ హక్కుల రేకేదారులు గాని ఎవరూ స్పందించకపోవడం.

రాజస్థాన్‌లో అజ్మీర్ పట్టణంలో 13 వ శతాబ్దంలో నివసించిన మొయినుద్దీన్ ఛిస్తి స్మారకార్థం నిర్మించిన దర్గా అన్ని మతాల ప్రజలకు ఒక దర్శనీయ స్థలం. సూఫీ ఎళీళీషి మొయినుద్దీన్ ఛిస్తీ అనంతరం ఆయన శిష్యులు సూఫీయిజాన్ని ప్రచారం చేస్తూ దేశంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించారు. సూఫీయిజం ప్రేమను, సామరస్యాన్ని, సోదర భావాన్ని బోధించే ఒక కల్ట్. అందుకే సూఫీ ఎళీళీషుల బోధనలు, సూఫీ సాహిత్యం, సూఫీ భక్తి గీతాలు అన్ని మతాల ప్రజలను ఆకర్షించాయి. వారు మరణించిన తర్వాత ఆయా ప్రాంతాలలో దర్గాలు వెలసి అన్ని మతాల ప్రజలకు దర్శనీయ స్థలాలుగా మారినాయి. జహంగీర్ పీర్ దర్గా, జాన్ పాడ్ దర్గా, పహాడీ షరీఫ్ దర్గా, నిర్మల్ ఘాట్ రోడ్డు మొదట్లో ఉన్న షేక్ సాబ్ దర్గా లాంటివి అనేకంగా తెలంగాణ వ్యాప్తంగా వెలసిన సూఫీ దర్గాలకు హిందువులు, ముస్లింలు, ఇతర మతస్థులు వెళ్ళి మొక్కులు తీర్చుకోవడం చూస్తూనే ఉన్నాము. నిర్మల్ దగ్గర సూఫీ నగర్ పేరుతో దర్గా వద్ద ఒక ఊరు కూడా వెలిసింది. ఈ సహజీవన సంస్కృతే 'గంగా జమునా తేహజీబ్'గా దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది.

అజ్మీర్ దర్గా దేశవ్యాప్తంగా అన్ని మతాల ప్రజలకు మంచి ప్రజాదరణ కలిగిన దర్శనీయ స్థలం. ఆజ్మీర్ దర్గాను సందర్శించిన వారి కోరికలు తీరుతాయని అపార నమ్మకం ప్రజల్లో ఉన్నది. ఆజ్మీర్ దర్గాతో నాకు ఉన్న ఒక అనుభవాన్ని గుర్తు చేయాలని అనుకుంటున్నాను. 2010లో తెలంగాణ ఉద్యోగుల సంఘం నాయకులు, మరికొంతమంది సభ్యులం జస్టిస్ శ్రీక ృష? కమిటీకి నివేదిక సమర్పించడానికి దిల్లీ వెళ్ళాము. ఆ కార్యక్రమం అనంతరం అందరం కలిసి అజ్మీర్ దర్గా వెళ్ళాము. తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తే అజ్మీర్ దర్గా మళ్లీ సందర్శిస్తామని మాలో కొందరు మొక్కుకున్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాగానే సంఘం సభ్యులందరూ మళ్ళీ వెళ్ళి తమ మొక్కును చెల్లించుకున్నారు. ఈ దర్గాను సందర్శించి చాదర్ సమర్పించని రాజకీయ నాయకుడు ఈ దేశంలో లేడంటే అతిశయోక్తి కాదు. 13 శతాబ్దంలో అంటే సుమారు 700 ఏండ్ల క్రితం నిర్మించిన అంతటి ప్రజాదరణ కలిగిన ఈ దర్గాను కూడా హిందూ మత ఛాందసులు వదిలిపెట్టలేదు. అజ్మీర్ దర్గా ఒకప్పుడు శివాలయం అని వాదిస్తూ రాజస్థాన్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మదన్ రాథోర్ అజ్మీర్ సివిల్ కోర్టులో కేసు వేసినట్టు, కోర్టు సర్వే నిర్వహించమని ఆదేశాలు జారీ చేసినట్టు వార్తలు చదివి మనసు వికలమయింది.

ప్రాచీన భారత ఉప ఖండంలో శైవం, వైష?వం మధ్య, వైదిక, బౌద్ధ మతాల మధ్య, మధ్యయుగాలలో హిందు, ఇస్లాం మతాల మధ్య ఘర్షణలు ఉన్నప్పటికీ సమ్మిళిత సహజీవనం ఈ ఉప ఖండంలో శతాబ్దాలుగా కొనసాగుతూ వచ్చింది. ఇస్లాం భారతదేశంలోకి అడుగుపెట్టి సూఫీ ఎళీళీషుల ద్వారా దేశంలోని ఇతర ప్రాంతాలకు, తెలంగాణలోకి వ్యాపించింది. తెలంగాణలో ఇది కుతుబ్ షాహిల కాలం కంటే ముందు నుంచి ఉనికిలో ఉన్నది. మిశ్రమ సహజీవన సంస్కృతి హైదరాబాద్ రాజ్యంలో వెల్లివిరిసింది. అందుకు ఉదాహరణ తెలంగాణలో ఘనంగా జరిగే మొహర్రం ఉత్సవాలు. గత యుగాలలో మన దశంలోని వివిధ రాజ్యాల పాలకులు.. హిందువులైనా, ముసల్మాన్‌లైనా.. మతతత్వాన్ని అమలు చేసి ఉండవచ్చు. వైదిక మతాన్ని ఆశ్రయించిన హిందూ రాజులు బౌద్ధ, జైన ఆలయాలను శైవ, వైష?వ ఆలయాలుగా మార్చినట్టు చరిత్రకారులు అనేకం గుర్తించారు. తిరుమల బాలాజీ మందిరం ఒకప్పుడు బౌద్ధ ఆరామమని విశ్లేషిస్తూ పుస్తకాలు కూడా ప్రచురితమయినాయి. అట్లాగే ముస్లిం పాలకులు కూడా హిందూ ఆలయాలను కూల్చి, లేదా వాటి పక్కనే మసీదులు కట్టి ఉంటారు. విగ్రహాలను ధ్వంసం చేసి ఉంటారు. కానీ ప్రజలు మాత్రం కలిసి మెలసి జీవించారు. తిరుమల వేంకటేశ్వరుని గుడి తమదేనని బౌద్ధులు కేసు వేస్తే ఎలా ఉంటుంది? తిరుమల గుడిని బౌద్ధులకు అప్పగిస్తారా? ఆదిలాబాద్ జిల్లాలో జైనద్ లో ఉన్న ఒకప్పటి జైన దేవాలయం హిందూ దేవాలయంగా మారింది. ఊరి పేరులోనే జైనం కనిపిస్తున్నది. ఈ దేవాలయంపై జైనులు కేసు వేస్తే జైనులకు అప్పగిస్తారా? రాచరిక వ్యవస్థలో చరిత్రలో జరిగిన అనేక తప్పిదాలను ఈ రోజు తిరగదోడుతూపోతే ఈ దేశంలో మత సామరస్యత చెదిరిపోయి మత వైషమ్యాలు పెచ్చురిల్లి పోవా? ఆజ్మీర్ దర్గా కేసుపై ఎంఐఎం అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు, మత మైనారిటీల హక్కుల కోసం గొంతు చించుకొని మాట్లాడే అసదుద్దీన్ ఒవైసీ స్పందిస్తూ 'ఇది దేశాన్ని అస్థిరపరచే చర్య' అన్నాడు. ఇప్పుడు మనం ప్రజాస్వామ్య యుగంలో ఉన్నాము. దేశానికి ఒక రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకున్నాము. భిన్నత్వంలో ఏకత్వం మన రాజ్యాంగ స్ఫూర్తి. మతాచరణ మన వ్యక్తిగతం, రాజ్యాంగాచరణ సామాజికం చేసుకోవలసిన అత్యవసర పరిస్థితి ఇప్పుడు దేశంలో నెలకొని ఉన్నది.

ఇక రెండవ అంశంలోకి వెళితే.. మన పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌లో మత మైనారిటీలైన హిందువులపై, హిందూ దేవాలయాలపై కొన్ని నెలలుగా ఇస్లాం మతతత్వవాదుల దాడులు జరుగుతున్న వార్తలు దేశాన్ని కుదిపివేస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువుల మీద, హిందూ దేవాలయాల మీద మెజారిటీ ఇస్లాం మతతత్వం పేట్రేగిపోయి దాడులు చేస్తుంటే ఈ దేశంలో ఉన్న లౌకికవాదులు, మైనారిటీ హక్కుల రేకేదారులు ఎందుకు మాట్లాడరు? దాడులను ఎందుకు ఖండించరు? అన్న ప్రశ్నలు నా లాంటి వారిని కలచి వేస్తున్నది. అక్కడి మైనారిటీ హిందువుల మీద దాడులను ఖండించే బాధ్యతను సంఘ్ పరివారానికే వదిలిపెడితే ఈ దేశంలో లౌకిక వాదం ఎట్లా నిలబడుతుంది? మెజారిటీ మతతత్వం ఫాసిజానికి దారి తీస్తున్న వాదనతో ఏకీభావం కలిగిన వాళ్ళు పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్, మయన్మార్, ఇజ్రాయిల్, సిరియా, ఆఫ్రికా తదితర దేశాలలో మత మైనారిటీలపై (ఏ మతస్థులైనా) జరిగే ఫాసిస్టు దాడులకు ఇక్కడ లౌకిక వాదులు స్పందించకపోతే లౌకిక వాదం ఎట్లా నిలబడుతుంది? సంఘ్ పరివార్ భావ ప్రచారానికి లోను కాకుండా ఈ దేశ యువతను కాపాడుకోవడం ఎట్లా? ఈ దేశంలో ముస్లిం మత మైనారిటీల హక్కుల గురించి పార్లమెంట్‌లో, పార్లమెంట్ బయట గొంతు చించుకొని అరిచే అసదుద్దీన్ ఒవైసీ బంగ్లాదేశ్‌లో మత మైనారిటీలపై జరిగే దాడులను కూడా అంతే తీవ్రంగా ఖండించాలి కదా! ఆజ్మీర్ దర్గా కేసు దేశాన్ని అస్థిర పరుస్తుందని సరిగ్గానే ఆవేదన వ్యక్తం చేసిన అసదుద్దీన్ కు బంగ్లాదేశ్‌లో మత మైనారీటిలపై దాడులను ఖండించడానికి మాటలు రావెందుకు? రాహుల్ గాంధీ, ఇతర లౌకిక పార్టీల నాయకులు స్పందించరెందుకు? హక్కుల సంఘాల వారు మౌనం వీడరెందుకు? పాలస్తీనా సంఘీభావ కవిత్వం రాసే కవులు, హిందూ మతతత్వ ఫాసిజాన్ని వ్యతిరేకిస్తూ రచనలు చేసే రచయితలు, కవులు స్పందించరెందుకు? మనం అన్ని రకాల మత తత్వాలను వ్యతిరేకించాలి కదా! దేశంలో మతతత్వ ఫాసిజం ప్రబలకుండా చూడవలసిన బాధ్యత ప్రజాస్వామ్యాన్ని, సమాజ హితాన్ని కోరుకునే ప్రజలదే. ఇవ్వాళ్ళ మనం అన్ని రకాల మతతత్వాలకు వ్యతిరేకంగా నిలబడవలసిన అవసరం ఏర్పడింది.

సంఘ్ పరివారం తయారు చేసి వదులుతున్న నేరేటివ్స్ ఈనాటి యువతరాన్ని, మధ్య తరగతి మేధావి వర్గాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. వారిని లౌకిక భావనల నుంచి దూరం చేస్తున్నది. అదే సమయంలో సంఘ్ పరివార్ నేరేటివ్స్‌కి కౌంటర్ నేరేటివ్స్ తయారు చేయడంలో దేశంలో లౌకిక వాదులు విఫలమవుతున్నారు. అన్ని రకాల మత తత్వాలను వ్యతిరేకించకుండా కేవలం మెజారిటీ మత తత్వం పేరిట హిందూ మతతత్వాన్ని మాత్రమే వ్యతిరేకిస్తే ఈ దేశంలో లౌకికవాదాన్ని కాపాడుకోలేము. ఇక్కడ లౌకికవాదుల నుంచి తప్పిదాలు జరుగుతున్నాయని నా భావన. లౌకిక వాదులు తమ పాక్షిక వైఖరిపై పునర్విచారణ చేసుకోవడం అవసరం. లేనట్లైతే దేశంలో లౌకిక తత్వం బలహీన పడుతుంది. మతతత్వ ఫాసిస్టు శక్తులు వేళ్లూనుకుంటాయి. ప్రధాన తెలుగు పత్రికలు బంగ్లాదేశ్ పరిణామాలపై సంపాదకీయాలు రాయడం హర్షించదగినది. అయితే లౌకిక వాదులు ఇంకా మౌనం వహించడం మాత్రం బాధిస్తున్నది

## ప్రశాంతంగా ఎన్‌ఎంఎంఎస్ పరీక్షలు

### ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శశికుమార్, నోడల్ అధికారి రత్నకుమార్

### 585 మంది విద్యార్థులు హాజరు



పాడేరురూరల్,: జిల్లాలో ఆదివారం నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్‌ఎంఎంఎస్) పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీరావు తెలిపారు. ఈ పరీక్షలు ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగాయన్నారు. పాడేరు డివిజన్‌లో రెండు కేంద్రాల్లో, రంపచోడవరం డివిజన్‌లో మూడు కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించామన్నారు. ఈ పరీక్షలకు 5 కేంద్రాల్లో 638 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 585 మంది మాత్రమే హాజరయ్యారని తెలిపారు. జిల్లా అసిస్టెంట్ కమిషనర్(ప్రభుత్వ పరీక్షలు)ఆర్.శశికుమార్, జిల్లా నోడల్ అధికారి సీహెచ్.రత్నకుమార్‌లు పాడేరు తలారిసింగిలోని పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లాలో ఐదు పరీక్ష కేంద్రాలను సంబంధిత మండల విద్యాశాఖాధికారులు పర్యవేక్షించారని డీఈవో తెలిపారు.

## రాఘవేంద్రుని సన్నిధిలో ప్రముఖులు



మంత్రాలయం, ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం మంత్రాలయం రాఘవేంద్ర స్వామిని ఆదివారం ప్రముఖులు దర్శించుకున్నారు. కరా?టక రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి చలువరాయస్వామి, ఏపీ హైకోర్టు జడ్జిలు జస్టిస్ న్యాపతి విజయ్, జస్టిస్ మహేశ్వరరావు కుంచెం వేర్వేరు సమయాల్లో రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నారు. శ్రీమఠం మహాముఖ ద్వారం వద్ద మఠం మేనేజర్లు వెంకటేష్ జోషి, శ్రీపతి ఆచార్, ఐపీ నరసింహామూర్తిలు వీరికి ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని రాఘవేంద్ర స్వామి మూల బ ృందావనానికి విశేష పూజలు చేశారు. అనంతరం మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు మెమెంటో, శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షింతలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. వీరి వెంట మఠం సిబ్బంది అనంతపురాణిక్, జేపీ స్వామి,ఎస్ఐ పరమేష్ నాయక్, వ్యాసరాజార్,దేశాయి నరసింహ ఆచార్, ప్రకాష్ ఆచార్,రంగస్వామి, జయతీర్థ ఆచార్ తదితరులు పాల్గొన్నారు.

## చమురు మంటలు రగిల్చిన ఉద్యమాలు

యాభై సంవత్సరాల క్రితం, 1974లో దేశ రాజకీయాలలో చోటుచేసుకున్న కొన్ని పరిణామాలు, అజేయురాలుగా వెలుగొందుతున్న ఇందిరాగాంధీకి చిక్కులు తెచ్చిపెట్టాయి. ఇజ్రాయెల్‌పై 1973 యుద్ధంలో అరబ్ దేశాల ఓటమితో అంతర్జాతీయ విపణిలో చమురు ధరలు పెరిగి, భారత ఆర్థిక వ్యవస్థ ఆటుపోట్లకు గురయింది. నిత్యావసరాల ధరలు మిన్నంటి కోట్లాది కుటుంబాలు అల్లల్లాడిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రజ్వరిల్లిన విద్యార్థి, యువ జన ఉద్యమాలు దేశ రాజకీయాలలో పెనుమార్పులకు దారితీశాయి. 1970 దశకం మధ్యనాళ్లో వేల మైళ్ల దూరంలో జరిగిన యుద్ధం మన దేశ రాజకీయాలను ఎలా ప్రభావితం చేసిందన్నది ఆసక్తికరమైన చరిత్ర.

ఇజ్రాయెల్, అరబ్ దేశాల మధ్య ఎడతెగని యుద్ధాలలో ఒకటైన యోమ్ కిపూర్ యుద్ధం (రమదాన్ యుద్ధంగా కూడా ప్రసిద్ధి) 1970 దశకం మధ్యనాళ్లలో భారత రాజకీయాల్లో పెను మార్పులకు ప్రధాన కారణాలలో ఒకటి. ఆ యుద్ధం 1973 అక్టోబర్ లో ఇజ్రాయెల్‌పై ఈజిప్ట్, సిరియాల దాడితో మొదలై అదే నెలలో ఇజ్రాయెల్ పాక్షిక విజయంతో ముగిసింది. ఆ పోరులో మరొక తొమ్మిది అరబ్ దేశాలే కాక, క్యూబా, ఉత్తర కొరియాల సైనికులు కూడా ఈజిప్ట్, సిరియాల పక్షాన పోరాడాయి. ఈ యుద్ధానంతరం అవమాన భారంతో, తమను సమర్థించని దేశాలకు (అగ్రదేశాలతో సహా) గుణపాఠం నేర్పాలని ఒపెక్ దేశాలు చమురు ధరను అమాంతం 70 శాతం పెంచగా బ్యారెల్ ధర 5.11 డాలర్ల మేరకు పెరిగింది. మిత్ర దేశాలు గనుక తమ పట్ల అరబ్బులు సానుకూల ధోరణిని కనపరుస్తారని ఆశించిన భారత్కు నిరాశ ఎదురయ్యింది. నిర?యించిన చమురు ధర ప్రపంచానికంతటికీ వర్తిస్తుందని భారత్కు మినహాయింపు ఇవ్వలేమని ఒపెక్ తేల్చి చెప్పింది.

దాంతో భారత్‌కు కష్టాలు మొదలయ్యాయి. అంతవరకు ఐదు వందల మిలియన్ డాలర్లున్న దిగుమతి వ్యయం ఒక్క సారిగా 1.3 బిలియన్ డాలర్లకు చేరింది. అప్పటికే రెండు సంవత్సరాలుగా వర్షాభావాన్ని ఎదుర్కొంటున్న దేశం ఆర్థిక సంక్షోభంలో పడిపోయింది. ధరలు ఆకాశాన్నంటాయి. 1971లో 3.08 శాతం ఉన్న ద్రవ్యోల్బణం రేటు 1974లో 28.60 శాతానికి పెరగగా ప్రభుత్వం ఒక లాంటి 'షాక్' లోనికి జారుకున్నది. పాలనా దక్షుడు, ఆర్థిక శాస్త్ర నిపుణుడు అయిన సి.సుబ్రహ్మణ్యం దిద్దుబాటు చర్యలేవీ ఫలితాలను ఇవ్వలేదు.

ఈ ధరల పెరుగుదలను సహజంగానే ప్రతిపక్షాలు వ్యతిరేకించాయి. ఇందిరా గాంధీపై ప్రతీకారాన్ని తీర్చుకోవడానికి పాత కాంగ్రెస్ నాయకులు (మొరార్జీ దేశాయ్, అతుల్య ఘోష్, సంజీవ రెడ్డి ప్రభ ృతులు), భారతీయ జన్ సంఘ్, సోషలిస్టులు (భారతీయ క్రాంతి దళ్)లకు అంది వచ్చిన అవకాశమైంది. ధరల పెరుగుదల, పెరిగిన అవినీతి, ప్రభుత్వ అలసత్వం పై పోరాటానికి సిద్ధమవుతున్న తరుణంలో వారికి మరొక సువరా?వకాశం లభించింది. 1973 డిసెంబర్ లో అహ్మదాబాద్ లో ఎల్.డీ (లాల్ భాయ్ దల్పత్ భాయ్) ఇంజనీరింగ్ కళాశాలలో ఒక్కసారిగా 20 శాతం పెరిగిన మెస్ బిల్లుకు వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన ఆందోళన అప్పటి ముఖ్యమంత్రి చిమన్ భాయ్ పటేల్ అవినీతికి వ్యతిరేకంగా జరగబోయే ఉద్యమానికి నాంది పలికింది.

ఈ ఉద్యమం 'నవ్ నిర్మాణ్ ఆందోళన్' గా చరిత్రపుటల్లో స్థానం సంపాదించుకుంది. రెండు నెలల పాటు ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు , విద్యార్థులు, కార్మికులు, మహిళలు గుజరాత్ ను స్తంభింపచేసి చిమన్ భాయ్ పటేల్ బేషరతుగా రాజీనామా చేయాలని ఎలుగెత్తి డిమాండ్ చేశారు. మొరార్జీ దేశాయ్ ఆమరణ నిరాహార దీక్షకు ఉపక్రమించారు. రాష్ట్రమంతటా ఉగ్ర రూపం దాల్చిన నిరసనలో పోలీసు కాల్పులలో దాదాపు వందమంది మరణించారు. ప్రజాభీష్టానికి తలొగ్గిన ఇందిరా గాంధీ ఆదేశం మేరకు చిమన్ భాయ్ 1974 ఫిబ్రవరిలో రాజీనామా చేయగా ఆ తరువాత రెండు నెలల్లో అన్ని పార్టీలకు చెందిన శాసన సభ్యులు పెద్ద ఎత్తున రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో మార్చి నెలలో రాష్ట్రపతి శాసన సభను రద్దు చేశారు.

అదే సమయం లో బిహార్ లో రాష్ట్ర ప్రభుత్వ అవినీతి, పెరిగిన ధరలకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య సమర యోధుడు, గాంధేయ వాది, సర్వోదయ నాయకుడు జయప్రకాష్ నారాయణ్ నేత ృత్వం లో ప్రజలు ఉద్యమించారు. దేశ వ్యాప్తంగా ప్రజ్వరిల్లిన నిరసనలలో మధ్యప్రదేశ్‌లో పోలీసు కాల్పులు ఎనమండుగురిని బలి గొన్నాయి. మార్చి 1974లో బిహార్ లో ప్రముఖ రాజకీయ పార్టీల అనుబంధ విద్యార్థి సంఘాలన్నీ భారీ బహిరంగ సభలో తాము లోక్ నాయక్ నేత ృత్వంలో సంపూర? విప్లవాన్ని సాధిస్తామని ప్రతిన పూనాయి. బిహార్ ఛాత్ర సంఘర్ష్ సమితి పేరుతో ఏర్పాటైన సంయుక్త కార్యాచరణ సంఘానికి అధ్యక్షుడిగా పాట్నా విశ్వ విద్యాలయ విద్యార్థి సంఘం అధ్యక్షుడైన లాలూ ప్రసాద్ యాదవ్ ఎన్నికవ్వగా, బిహార్ ప్రస్తుత ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, సుశీల్ కుమార్ మోడీ, వశిష్ట నారాయణ్ సింగ్, రామ్ విలాస్ పాశ్వాన్ (ఈయన అప్పటికే శాసన సభ్యుడు) రవి శంకర్ ప్రసాద్ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ 'సంపూర? క్రాంతి' ఉద్యమం లో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జూలై నెలలో ఒక భారీ బహిరంగ సభలో జయ ప్రకాష్ నారాయణ్ తాను దేశ వ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని తీవ్ర తరం చేయనున్నట్లుగా ప్రకటించారు. కొన్ని నెలల తరువాత ఆయన పోలీసులకు సైనిక దళాలకు కూడా ప్రభుత్వంపై తిరుగుబాటు చేయమని పిలుపునివ్వడం గమనార్హం. ఈ ప్రకటనను రాజ్యాంగ వ్యతిరేక చర్యగా చాలామంది విమర్శించారు. ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించడానికి ఇది కూడా ఒక కారణంగా పలువురు పేర్కొంటారు. బిహార్ లో విద్యార్థుల ఒత్తిడికి 30 మందికి పైగా ప్రతిపక్ష ఎంఎల్ఏలు రాజీనామా చేశారు. కానీ గుజరాత్లో వలే ముఖ్యమంత్రి మార్పిడి జరగలేదు. ఈ లోగా జబల్ పూర్ లోక్ సభ నియోజక వర్గ సభ్యుడైన సీనియర్ కాంగ్రెస్ నేత సేథ్ గోవింద్ దాస్ మరణించగా జరిగిన ఉప ఎన్నికలో విద్యార్థి నాయకుడు ఉద్యమ కారుడు అయిన శరద్ యాదవ్ ను ఉమ్మడి ప్రతిపక్ష అభ్యర్థిగా జయప్రకాశ్ నారాయణ్ నిలబెట్టారు. శరద్ యాదవ్ గెలిచాడు. ఆ గెలుపు ప్రతిపక్షాల ఆత్మ స్థైర్యాన్ని ద్విగుణీక ృతం చేసింది. లక్ష్యాలలో, కార్యాచరణలో స్పష్టత లోపించినా, ప్రజా బాహుళ్యంలో గల అసంత ృప్తికి, కాంగ్రెస్ ఏకఛత్రాధిపత్యం పట్ల వ్యతిరేకతకు అద్దం పట్టిన ఈ ఉద్యమ ప్రకంపనలు దేశమంతటా వినిపించాయి. ఈ రెండు ఉద్యమాలలో రాజకీయ ఓనమాలు దిద్దిన నాటి విద్యార్థి నాయకులైన శరద్ యాదవ్, అరుణ్ జైట్లీ, వెంకయ్య నాయుడు, విజయ్ గోయల్, భూపేంద్ర సింగ్ చుడసామ లాంటి వారు తరువాతి కాలంలో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాజకీయాలను ప్రభావితం చేయగా, పదుల సంఖ్యలో యువ కళాకారులు, పాత్రికేయులు ఈ ఉద్యమాలలో పాల్గొన్నారు.




ఆ తరువాత చోటు చేసుకున్న గొలుసు కట్టు పరిణామాలైన దేశ వ్యాప్త నిరసనలు, రాయిబరేలి లో ఇందిరా గాంధీ ఎన్నికను అలహాబాద్ హై కోర్టు కొట్టివేయడం, సుప్రీమ్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు, ఎమర్జెన్సీ విధింపు అందరికీ తెలిసినవే. నవ నిర్మాణ్ ఉద్యమాన్ని విశ్లేషిస్తూ ది ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లి లో వ్రాసిన ఒక సమగ్ర వ్యాసంలో ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త ఘన్ శ్యామ్ షా ఆ ఉద్యమంలో పాల్గొన్న శక్తులన్నీ ప్రగతిశీలకమైనవి కావని స్పష్టం చేశారు. ఆ ఉద్యమం రిజర్వేషన్ వ్యతిరేక ధోరణులను కనపరచిందని కూడా పేర్కొన్నారు. అదే విధంగా బిహార్ ఉద్యమాన్ని అరాచకత్వానికి ప్రతీకగా, జయప్రకాశ్ నారాయణ్‌ను అనార్కిస్టుగా విమర్శించినవారూ లేకపోలేదు. బిహార్ లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సిపిఐ సమర్థించగా సిపిఐ(ఎం) వ్యతిరేకించింది. గుజరాత్, బిహార్ ఉద్యమాల వలన భారతీయ జన సంఘ్ గణనీయంగా బలపడిందన్నదీ నిజం. యోమ్ కిపూర్ యుద్ధం భారత రాజకీయాలను కొంత మేరకు ప్రభావితం చేసిందనడానికి చారిత్రక ఆధారాలున్నాయి.

Sub Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)APPin.code:518501 Cell No: 9849499960 9059696959